www.aksharamtelugudaily.com

సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

అనుబంధ సంచిక

శుక్రవారం, 17 నవంబర్ 2023 పేజీలు : 10

## బీఆర్ఎస్ ఎన్నికల ప్రచారానికి జనం నీరాజనం..

- ఖమ్మంలో పువ్వాడ విజయాన్ని కాంక్షిస్తూ హోంమంత్రి మహమూద్ అలీ, ఎంపీ నామ నాగేశ్వరరావు నిర్వహించిన ఎన్నికల ప్రచారానికి అనూహ్య స్పందన..
- బీఆర్ఎస్ కు మద్దతుగా నిలిచిన ప్రజలు



వివరాలు 2లో

# గి పెద్దపెల్లిలో ఎవలు గెలుత్తరే..

కమాన్ ముచ్చట్లు..






2లో..

"అరే రాజన్న.. ఇటు రావే నువ్వు, మంచి టైం కి వచ్చినావ్, గీ పెద్దపెల్లిలో గీసారి ఎవరు గెలుత్తరే .. నువ్వైతే మంచిగా చెప్తావ్"అడిగిండు లచ్చన్న. పెద్దపల్లిలోని కమాన్ ముందట ఉన్న హెూటల్లో అందరు గుమిగూడి ఎన్నికల గురించి ముచ్చట పెట్టుకుంటర్రు. గప్పుడే రాజకీయాల గురించి కొత్త, కొత్త ముచ్చట్లు చెప్పే రాజన్న ఆడికి అచ్చిండు. "ఏ పిల్లగా మా రాయన్నకు మంచి చాయి ఇయ్యి" అనంగనే ఓ పిల్లగాడు గరం చాయ్ తెచ్చిండు. చాయే గిలాస చేత పట్టుకొని తాగిండు "అందరయితే ఇజ్జన్న.. ఇజ్జన్న.. అంటర్రు, కార్ సారేమో.. సప్పుడు చేయకుండా ఉన్నడు... ఆఖరికి ఏమన్న చేత్తడంటర్రు.. గా బీఎస్పీ ఉషానేమో చాప కింద నీరు లెక్క ఉరుకుతుంది. ఎందుకోనే గిసారి ఏం దెలుత్తలేదు.. గి పెద్దపల్లి ఎన్నికల ముచ్చట ఏందో అన్నట్టుంది.."తాగిన ఛాయా గిలాస కింద బెడుతూ నిట్టూర్చాడు రాయన్న. "ఏందే రాజన్న.. దేశంలో, రాష్ట్రంలో ఎక్కడ ఏ చిన్న ముచ్చట దెలిసిన ఏమైందో చెప్పే నువ్వే గిట్ల అంటున్నావ్... అన్ని జెప్పినవు గానీ, గా బీజేపీ ముచ్చట చెప్పలే" పక్కనున్న మల్లన్న అడిగిండు. "ఏముందే.. గా బీజేపీలా.. ఊరించి ఊరించి ఆఖరికి గా.. ప్రతిప్ రావుకు బిజెపి టికెట్ ఇచ్చే, ఆయన ఏమో ఎవరికి తెలువదాయ.. ఆయన సింగల్ సదిరవరకే యాళ్ళ కావట్టే, ఎప్పుడు ప్రచారం జెత్తడు.. ఆయన ఎంబడి ఎవలుంటారో తెలవదాయే.. ఏందో ఆ పార్టీ ముచ్చట అంటర్రు.. పబ్లిక్."రాజన్న అన్నడు. "అది కాదు గాని, గా నల్ల మనో రెడ్డి ఏందే.. ఉన్న పార్టీ టికెట్ ఇయ్యకపాయే.. గా పువ్వు పార్టీ కోసం జూసే, గది కూడా రాకపాయే.. అయినా నేను ఎట్లైనా పోటీలో ఉంటాని చెప్పుక తిరిగిండు..

• దొమ్మటి రాజేష్, పెద్దపల్లి



## పోలింగ్ సిబ్బంది రెండవ ర్యాండమైజేషన్ పూర్తి

- కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ముజమ్మిల్ ఖాన్
- ఎన్నికల పరిశీలకులతో కలిసి రెండవ దశ పోలింగ్ సిబ్బంది ర్యాండమైజేషన్ నిర్వహించిన జిల్లా కలెక్టర్

పెద్దపల్లి ప్రతినిధి, అక్షరం న్యూస్: జిల్లాలో జరిగే అసెంబ్లీ ఎన్నికల నిర్వహణకు పోలింగ్ సిబ్బంది రెండవ దశ ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేసినట్లు కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ముజమ్మిల్ ఖాన్ తెలిపారు.గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ముజమ్మిల్ ఖాన్ రామగుండం అసెంబ్లీ నియోజకవర్గం ఎన్నికల సాధారణ పరిశీలకులు రాజేష్ సింగ్ రానా, పెద్దపల్లి, మంథని అసెంబ్లీ నియోజకవర్గాల ఎన్నికల సాధారణ పరిశీలకులు సి.ఎన్. శ్రీధర, పోలీస్ పరిశీలకులు కె.కిషోర్, సంబంధిత అధికారులతో కలిసి పోలింగ్ సిబ్బంది రెండవ దశ ర్యాండమైజేషన్ ప్రక్రియను నిర్వహించారు.లికలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ,లి జిల్లాలో మూడు అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో 837 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని, వీటిలో 130 పోలింగ్ కేంద్రాలు భూపాల్ పల్లి జిల్లాలో ఉన్నాయని వాటికి సిబ్బందిని భూపాలపల్లి జిల్లా కలెక్టర్ కేటాయిస్తారని, ధర్మపురి అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించిన ధర్మారం మండలంలోని 53 పోలింగ్ కేంద్రాల సిబ్బందిని ఇక్కడి నుండి కేటాయించడం జరుగుతుందని అన్నారు. పెద్దపల్లి రెవెన్యూ జిల్లాలో మొత్తం 760 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని , వీటికి ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్ అధికారి, ఓపిఓ లను కేటాయించడం మిగతా2 లో..

## బీఆర్ఎస్ పార్టీపై ప్రజలకు పూర్తి నమ్మకం

- దొంగ మొక్కులు మొక్కుతున్న కాంగ్రెస్ పార్టీని నమ్మొద్దు
- రాష్ట్రంలో.. రామగుండంలో ఎగిరేది గులాబీ జెండా
- మండలంలో ప్రతి ఎకరానికి సాగు నీరు అందించేందుకు లిఫ్ట్ ఏర్పాటుకు కృషి
- రామగుండం ఎమ్మెల్యే బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కోరుకంటి చందర్.



గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/అక్షరం న్యూస్: రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ పై టిఆర్ఎస్ పార్టీ పై ప్రజలకు పూర్తి నమ్మకం ఉందని ప్రజలందరూ తెలంగాణకు సీఎం కేసీఆర్ శ్రీరామరక్షగా భావిస్తున్నారని రామగుండం ఎమ్మెల్యే బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కోరుకంటి చందర్ అన్నారు. గురువారం రాత్రి స్థానిక మహిళలు మంగళ హారతులతో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే చందర్ మిగతా2 లో..

## టూరిస్ట్ నాయకుల మాటలు నమ్మొద్దు

- పల్లె ప్రగతితో పల్లెల రూపురేఖలు మార్చిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌దే
- కొత్తగూడెం హెూల్సేల్ కూరగాయల మార్కెట్,సివిల్ సప్లై గోదాంలలో హమాలీ కార్మికుల మధ్య ప్రచారం
- ప్రజలకు అందుబాటులో ఉండని నాయకులకు ఓటుతో బుద్ధి చెప్పాలి: వనమా అలేఖ్య

2లో



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా /కొత్తగూడెం/ అక్షరం న్యూస్: పల్లె ప్రగతితో పల్లెల రూపురేఖలు మార్చిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌దేనని డాక్టర్ వనమా అలేఖ్య అన్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి వనమా కు కొత్తగూడెం నియోజకవర్గమే తన ఇల్లని, ప్రజలే తన కుటుంబసభ్యులని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి వనమా మనవరాళ్లు వనమా అలేఖ్య, హర్షిని, మనీషా పేర్కొంటూ ఓటు అభ్యర్థించారు.

# బీఆర్ఎస్ పార్టీపై ప్రజలకు పూర్తి నమ్మకం...

(మొదటి పేజీ తరువాయి)



మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక ముఖ్యమంత్రి కేసీఆర్ నిరుపేదల సంక్షేమం కోసం అనేక పథకాలను రూపొందించి అమలు చేస్తూ పేదల పాలిట దేవుడిగా నిలిచారని ఆయన అన్నారు. ఎన్నికలు రాగానే దొంగ మ్నెక్కులు మ్నెక్కుతూ లేనిపోని వాగ్దానాలు చేస్తూ ప్రజలను మోసం చేసే మాటలు చెబుతున్నా కాంగ్రెస్ పార్టీని నమ్మితే మన జీవితాల బుగ్గిపాలవుతాయని,తెలంగాణ రాష్ట్ర సాధన కోసం చావు నోట్లో తల పెట్టి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి సంక్షేమ అభివృద్ధి లో దేశానికే ఆదర్శంగా మన రాష్ట్రాన్ని నిలిపిన కెసిఆర్ కి బీఆర్ఎస్ పార్టీకిమద్దతుగా నిలవాలని ఆయన కోరారు.55 ఏళ్ల కాంగ్రెస్ పరిపాలన మూలంగానే ప్రజలకు కష్టాలు వచ్చాయని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ బిజెపి నాయకులు ప్రజలను మోసం చేయడానికి మభ్య పెట్టడానికి ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు.ఆయా పార్టీల కుళ్లు కుతంత్రాలను ప్రజలు తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు.సీఎం కేసీఆర్ గొప్ప ఆలోచనలతోనే రాష్ట్రంలోని అన్ని వర్గాలు సంక్షేమ బాటలో ముందుకు సాగుతున్నాయని అన్నారు.నాపై నమ్మకంతో నన్ను గెలిపించిన నా రామగుండం ప్రజానీకం ఆరోగ్యం కోసం జిల్లాలో ఏర్పాటు కావలసిన మెడికల్ కళాశాలను రామగుండంలో ఏర్పాటు అయ్యేలా కృషి చేశానని అన్నారు.అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య పరిక్షలు చేపట్టడం జరుగుతుందని ఆయన తెలిపారు.రామగుండం నియోజకవర్గం లోని ప్రతి ఆడపడుచు ఆరోగ్యంగా ఉండాలని అందుకు అనుగుణంగానే ప్రతి ఆరు నెలలకు ఒకసారి స్థానిక ప్రభుత్వాసుపత్రికి వెళ్లి వైద్య పరీక్షలు చేయించుకోవాలని ఆయన కోరారు.కాంగ్రెస్ పాలనలో తెలంగాణ ప్రజలంతా అరిగోస పడ్డారని, వారి నమ్మితే గోసపడుతామని మోసపోతాం అని అన్నారు.

తెలంగాణ రాష్ట్రంలోని ప్రజలను కంటికి రెప్పలా కాపాడుతూ ప్రతి ఇంటికి సంక్షేమ పథకాన్ని అందిస్తున్నాసీఎం కేసీఆర్ కి ప్రజలందరూ అండగా ఉండాలని అన్నారు.ముఖ్యమంత్రి కేసీఆర్ రూపొందించిన బీఆర్ఎస్ పార్టీ మేనిఫెస్టో సకల జనుల సంక్షేమయోగ్యంగా ఉందని,ఎమ్మెల్యే, రామగుండం నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కోరుకంటి చందర్ అన్నారు.ఈ మేనిఫెస్టోలో గత పథకాల కొనసాగింపుతో పాటు,వాటికి మరింత ఆర్థిక లబ్ధిని చేకూర్చుతూ కొత్త పథకాలను ప్రవేశపెట్టారన్నారు.గత ప్రభుత్వాల హయాంలో రూ.200 ఉన్న 'ఆసరా పెన్షన్' ను కెసిఆర్ రూ.2,016 కు పెంచడం జరిగిందని,తిరిగి అధికారంలోకి రాగానే దశల వారీగా రూ.5,016కు పెంచుతామని అన్నారు. అలాగే దివ్యాంగుల పెన్షన్ ఇటీవలే రూ.4,016కు పెంచడం జరిగిందని, నూతన ప్రభుత్వ హయాంలో 6 వేలకు పెంచుతామన్నారు. పంట పెట్టుబడి సాయం 'రైతు బంధు' ప్రవేశపెట్టింది కేసీఆర్ రేనని ప్రస్తుతం 10వేల రూపాయలు ఉన్న రైతుబంధును దశలవారీగా 16 వేలకు పెంచుతామన్నారు. రాష్ట్రంలోని ఏ పేద కుటుంబం ఆకలికి అలమటించకూడదని, రేషన్ బియ్యంపై ఉన్న పరిమితిని ఎత్తివేసి ప్రతి వ్యక్తికి ఆరు కిలోల బియ్యాన్ని అందజేయడం జరుగుతోందని, రేషన్ షాపుల ద్వారా సరఫరా అవుతున్న బియ్యం తినడానికి ఇబ్బందికరంగా ఉందని కొన్ని వర్గాలనుంచి వస్తున్న విజ్ఞప్తి మేరకు 'అన్నపూర్ణ' పథకం ద్వారా రేషన్ కార్డుపై అందరికీ సన్న బియ్యం సరఫరా చేస్తామన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇబ్బడి ముబ్బడిగా పెంచిన గ్యాస్ సిలిండర్ ధర ప్రస్తుతం వెయ్యి రూపాయలకు చేరుకుందని, పేద, మధ్యతరగతి కుటుంబాలను దృష్టిలో పెట్టుకొని అర్హులైన కుటుంబాలకు 400 రూపాయలకే గ్యాస్ సిలిండర్ ను అందజేస్తామన్నారు. తెల్ల రేషన్ కార్డు కలిగిన 93 లక్షల కుటుంబాలకు 'కేసీఆర్ బీమా- ప్రతి ఇంటికి ధీమా' పథకం కింద 5లక్షల రూపాయల ఉచిత భీమా సౌకర్యం కల్పిస్తామన్నారు. అర్హులైన పేద కుటుంబాల మహిళలకు 'సౌభాగ్య లక్ష్మి' పథకం కింద నెలకు 3వేల రూపాయల జీవన భృతి అందజేస్తామన్నారు. సొంత ఇంటి జాగాలేని పేదలకు ఇండ్ల స్థలాలను సమకూరుస్తామన్నారు. 5లక్షల రూపాయలుగా ఉన్న ఆరోగ్యశ్రీ గరిష్ట పరిమితిని 'కెసిఆర్ ఆరోగ్య రక్ష' పేరుతో 15 లక్షలకు పెంచుతామన్నారు. అర్హులైన జర్నలిస్టులకు గ్యాస్ సిలిండర్, ఆరోగ్య రక్ష పథకాన్ని వర్తింపజేస్తామన్నారు. నిర్ణయం తీసుకుంటుందన్నారు. ఈ ప్రాంతంలో రూ.500 కోట్లతో మెడికల్ కళాశాల, రూ.30 కోట్లతో ఐటీ పార్క్, ఇండస్ట్రియల్ పార్క్, రూ.26 కోట్లతో సీనియర్ సివిల్ జడ్జ్ కోర్టుల సముదాయం, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం, దాదాపు ఆరు దశాబ్దాలుగా పెండింగ్ లో ఉన్న పెద్దంపేట, రాయదండి గ్రామ రైతులకు ఖుర్జ్ కమ్మి భూములకు పట్టాలు, యైటింక్లైన్ కాలనీ-పోతన కాలనీ మధ్య బ్రిడ్జి, కుందన పల్లి వద్ద రైల్వే ఓవర్ బ్రిడ్జి, చౌరస్తాల సుందరీకరణ వంటి ఎన్నో అభివృద్ధి పనులను తన హయాంలో చేయడం జరిగిందన్నారు. పోట్యాల గ్రామం లో ఆర్.ఆర్ ప్యాకేజీ వర్తించేలా కృషి చేస్తామన్నారు. నియోజకవర్గంలో దాదాపు 65 వేల కుటుంబాలు ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధిదారులు గా ఉన్నారని, వారంతా కెసిఆర్ రుణం తీర్చుకొని, హ్యాట్రిక్ ముఖ్యమంత్రిగా చేయడం కోసం నడుం బిగించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమం లో అంతర్గాం జడ్పీటీసి అముల నారాయణ గ్రామ సర్పంచ్ ఎదులపూరం నీరజ వెంకటేష్ కో ఆప్షన్ సభ్యులు గౌస్ పాషా మండల బీ.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షుడు తిరుపతి నాయక్ కోల సంతోష్ గౌడ్ గోపు అయులయ్య యాదవ్ ఇసంపల్లి తిరుపతి కంది చంద్రయ్య అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ ఎన్నికల ప్రచారానికి జనం నీరాజనం..

**ఖమ్మం/ తల్లాడ (అక్షరంన్యూస్):** ఖమ్మంలో పువ్వాడను గెలిపించి, అసెంబ్లీకి పంపిస్తే ఖమ్మాన్ని మరింత అభివృద్ధి చేస్తాడని రాష్ట్ర హోం శాఖ మంత్రి మహమూద్ అలీ, ఎంపీ నామ నాగేశ్వరరావు అన్నారు.పువ్వాడ విజయాన్ని కాంక్షిస్తూ ఖమ్మం నగరం 37, 38, 39, 40, 41, 27వ డివిజన్ల పరిధిలోని ఖిల్లా, కమాన్ బజార్, కాస్బా బజార్, బీకే బజార్, రాతి దర్వాజ, నిజాం పేట, శుక్రవారిపేట, బినకల్ రోడ్, %ర్ మీుతీఎ% స్కూల్ ముస్తఫా నగర్ వరకు భారీ ర్యాలీ.. రోడ్ షో చేపట్టారు.ప్రచారానికి ప్రజల నుంచి అనూహ్య స్పందన లభించింది. బైక్ ర్యాలీ హైలెట్ గా నిలిచింది. యువకులు భారీ సంఖ్యలో ర్యాలీలో పాల్గొని, బీఆర్ఎస్ కు మద్దతుగా నిలిచారు. ఈ సందర్భంగా పలు కూడళ్లలో వక్తలు మాట్లాడుతూ.. జిల్లాలో అన్ని స్థానాలు బీఆర్ఎస్ పార్టీ గెలుచుకుంటుందని అని ధీమా వ్యక్తం చేశారు.ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఈ పదేళ్ళలో ముస్లిం మైనార్టీల అభివృద్ధికిఅద్భుతంగాపని చేసిందన్నారు.ముఖ్యంగా ముస్లిం మైనార్టీలు అధిక సంఖ్యలో ఉన్న ఖమ్మంలో పువ్వాడ కు ఓటు వేసి అత్యధిక మెజారిటీ తో గెలిపించాలని కోరారు.పెద్ద ఎత్తున ప్రచారం నిర్వహించారు. ఖిల్లా ఏరియా తో పాటు కమాన్ బజార్, కస్బా బజార్, వైరా రోడ్డు, బీకే బజార్, ముస్తఫా నగర్ తదితర ప్రాంతాల్లో జిల్లాలో 10 కి 10 స్థానాలు బీఆర్ఎస్ గెలుచుకుని తీరుతుందని స్పష్టం చేశారు. వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని, మూడోసారి కేసీఆర్ సీఎం కావడం ఖాయమని అన్నారు. ప్రజల మద్దతు బీఆర్ఎస్ కే ఉందని, ఖమ్మం నగరాన్ని ఎంతో అభివృద్ధి చేసిన పువ్వాడ అజయ్ కుమార్ కు వెన్నుదన్నుగా నిలిచి, అత్యధిక మెజార్టీతో గెలిపిం0చి అసెంబ్లీకి పంపిస్తే మరింత అభివృద్ధి చేస్తారని అన్నారు. ఖమ్మాన్ని మరింతగా అద్భుతంగా అభివృద్ధి చేస్తారని అన్నారు.ప్రదర్శన జరుగుతున్నంత సేపు ప్రజలు, వ్యాపారులు ఆరు బయటకు వచ్చి, చిరు దరహాసంతో బీఆర్ఎస్ కు మద్దతు ప్రకటించరు. కార్యక్రమంలో ముస్లిం నేతలు, మైనార్టీ ప్రముఖులు, సీనియర్ నేతలు, కార్పొరేటర్ లు, నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పోలింగ్ సిబ్బంది రెండవ ర్యాండమైజేషన్ పూర్తి

(మొదటి పేజీ తరువాయి)

జరుగుతుందని అన్నారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలు ప్రకారం 20 శాతం అదనంగా సిబ్బంది కేటాయింపు ప్రక్రియ చేపట్టామని తెలిపారు. మన జిల్లాలో మొత్తం 913 మంది ప్రిసైడింగ్ అధికారులు, 913 మంది సహాయక ప్రిసైడింగ్ అధికారులు, 1826 మంది ఓపిఓ లు, 138 మంది మైక్రో అబ్జర్వర్లను పారదర్శకంగా ఎన్.ఐ.సి హైదరాబాద్ రూపొందించిన సాఫ్ట్ వేర్ వినియోగిస్తూ ఆన్లైన్లో ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేసామని తెలిపారు. ఈ ర్యాండమైజేషన్ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, రామగుండం రిటర్నింగ్ అధికారి జే. అరుణ శ్రీ, అదనపు కలెక్టర్ శ్యాం ప్రసాద్ లాల్, పెద్దపల్లి, మంథని రిటర్నింగ్ అధికారులు సి.హెచ్. మధుమోహన్, హనుమా నాయక్ , సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## టూరిస్ట్ నాయకుల మాటలు నమ్మొద్దు

(మొదటి పేజీ తరువాయి)





గురువారం కొత్తగూడెం హోల్సేల్ కూరగాయల మార్కెట్ వ్యాపారస్తులను ,పోస్ట్ ఆఫీస్ సెంటర్, లక్ష్మీదేవిపల్లి సివిల్ సప్లై గోదాంలలో హమాలీ కార్మికులను కలిసి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి వనమా కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు.ఎన్నికల ప్రచారంలో భాగంగా వనమా అలేఖ్య మాట్లాడుతూ రైతు బంధు, రైతు భీమా, కళ్యాణాలక్ష్మి, షాదీ ముబారక్, ఆసరా పెన్షన్లు ఇస్తున్న సంక్షేమాల ప్రభుత్వానికి మద్దతు తెలపన్నారు. టూరిస్ట్ నాయకుల మాటలు నమ్మొద్దని , పల్లె ప్రగతితో పల్లెల రూపురేఖలు మార్చిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్దేనని , కారు గుర్తుకు ఓటేయాలని, తాత వనమా ను భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్వి అధ్యక్షులు బత్తుల మధుచంద్, 30వ వార్డు కౌన్సిలర్ నేరెళ్ల శ్రీనివాస్, సీనియర్ బీఆర్ఎస్ నాయకులు పోస్ట్ ఆఫీస్ వాసు, మాట్లా గాయత్రి, ఖాజా మొయినుద్దీన్, జవహర్, సంగెం శివ, బర్ల అన్వేష్, కంచర్ల రామారావు, కార్మిక నాయకులు తదితరులు పాల్గొన్నారు

# గి పెద్దపెల్లిలో ఎవలు గెలుత్తెరే...

ఆఖరికి మల్ల పాత పార్టీలో జోచ్చిండు.. ఏందే గాయన లెక్క.. గిట్ల మూడుసార్లు అయ్యే..”అడిగిండు లచ్చన్న. “గాయన ఆ పార్టీకి పోయేందుకు పెద్దలు ఏదో ఆశ చూపిర్రిట.. మల్లీదో మతలబ్ కూడా ఉందంటర్రు.. వేరే దేశంల మంచి నౌకరి విడిచిపెట్టి అచ్చి ఇక్కడ ఎమ్మెల్యే అని తిరిగి తిరిగి ఆఖరికి మొఖం సాటేతాండు.. ఓ కట్టు మీద ఉంటే ఈసారి కాకపోయినా మల్లోసారైనా ఎమ్మెల్యే అయ్యేటోడని అందరూ బాధపడతాండే..”ఆగిండు రాజన్న. “అరే గా గంట రామన్న ఏందే కాంగ్రెస్, బిజెపి టికెట్ అని తిరిగి, ఆఖరికి మల్లబోయి, గా కారు పార్టీలో జేరిండు.. బీసీలకు రాజ్యాధికారమన్నడు.. జనాభా పరంగా ఏ పార్టీ బీసీలకు టికెట్లు ఇత్తలేదు అన్నడు.. బీసీలకు ఆత్మగౌరవం లేదని మొత్తుకున్నడు.. అవినీతి అవినీతి అని కారు పార్టీ ఎమ్మెల్యే మీద దుమ్మెత్తి పోసిండు.. మల్లవోయ్ గా ఎమ్మెల్యే సంకనేజేరిండా యే... అందరూ గిదేందని నవ్వుకుంటర్రు గాదె..”అన్నడు లచ్చన్న. ముగ్గురు కలిసి మరోసారి తాగుతాండగా పక్కపాన్ డబ్బులో పాన్ తీసుకొని నోట్లో ఏసుకుంటూ వాళ్ళ దగ్గరికి అచ్చిండు ఎంకన్న.ద“గీడ ఎలక్షన్ల ముందట రాజకీయ నాయకులను చూస్తే నవ్వాల్నో, ఏడవాల్నో దేలుత్తలేదు..” అన్నడు ఎంకన్న. “మొన్నటిదాకా ఎమ్మెల్యే ఎనుక ఉన్న జెడ్పిటిసిలు సర్పంచులు ఎంపీటీసీలు కౌన్సిలర్లు వార్డు మెంబర్లు ఇంకా చిన్న పెద్ద లీడర్లు కాంగ్రెస్లో జేరాబట్టే.. ఇదేందో తెలుత్తలేదు రాయన్న... కొంతమందేమో ఏనుగు పార్టీలో చేరబట్టే.. ఇంకొంతమందేమో కారెక్కవట్టే.. గిరిందో అర్థం అయితలేదు రాయన్న..” అన్నడు ఎంకన్న. “ఎండాకాలం రాంగనే.. ఆ బాయిల కప్పలు ఈ బాయలకు, ఈ బాయిలా కప్పలు ఆ బాయిలకు.. పోయినట్టే.. ఎన్నికలు రాంగానే ఇటోళ్ళటు, ఆటోళ్ళిటు... అందరు కలిసి ఎవలు గెలుత్తరో చూసి అటు పోతరు. ఎంకన్న.. గిక్కడ మాత్రం ఎవలు ఏడికి బోయిన ప్రతి దానికి ఓ లెక్క ఉందటర్రు..”అన్నడు రాజన్న “ఐతమాఏగానీ, గా కొలిపాక శీను ముచ్చటేందే.. రాజన్న.. ఎమ్మెల్యే టికెట్ అని బిజెపి ఎనుక తిరిగే ఆఖరికి అది రాకపోయే.. గిప్పుడు గాయన ఏ పార్టీలో జేరుతాడట..”అడిగిండు లచ్చన్న. “పైన కులపోడు ఉన్నడని, బిజెపి టికెట్ అత్తదని ఆశపడ్డడు.. అది పెద్ద పార్టీ కదా, దానికి లెక్కలు ఉంటాయి కదా, ఆఖరికి మొండి చేయి చూపే... టికెట్ అత్తదని కులపోలందర్నీ పిలిచే, రోజు మీటింగ్ లాయే.. బాగా ఖర్చు పెట్టిందట.. గిప్పుడైతే కారు చేయి ఏనుగు పార్టీలు అందరూ శీను సుట్టూత తిరుగుతూ మా పార్టీలో రా అంటారట.. ఏదో ఆశ సూపుతాంర్రట.. గాయనేమో నాకు రాజకీయ భవిష్యత్తు గావాలని అంటుండట.. ఓ పార్టీ ఏమో ఏమిచేది బయట చెప్పఎంగానీ, నీకు చెప్తం అంటుందట.. మరో పెద్ద నాయకుడు నీకేమిత్తమో నీకు, బయట కూడా చెప్తాం అంటడట.. సీనేమో నాకేదిచ్చిన అందరికీ ముందు జెప్పలే అంటుందట.. ఇంకో పార్టీ ఏమో నీకు ఎంత కావాలో చెప్పమని అడుగుతుందట.. గాయన ఇంకా ఆలోచిల్లోనే ఉండట.. అయితే శీను ఎనకనే ఇప్పటికీ కూడా తన కులపోల్లు గిర్ర గిర్ర తిరుగుతాంద్రని అంటార్రు.. గీ శీను చాప ఎవలకి జిక్కుతద్దో... మరో ముచ్చటతో మల్ల రేపు గలుద్దాం...



# పోలింగ్ బూత్ స్థాయి ఎన్నికల వారియర్స్‌తో బోయినపల్లి సమావేశం

**- అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ వ్యూహాలపై సూచనలు విధివిధానాల వివరణ**



**రాజన్న సిరిసిల్ల బ్యూరో/నవంబర్-17(అక్షరంన్యూస్):** సిరిసిల్ల సెంబ్లీ నియోజకవర్గం పరిధిలోని వీర్నపల్లి, ఎల్లారెడ్డిపేట, గంభిరావుపెట మండలాల పోలింగ్ బూత్ స్థాయి బీ ఆర్ ఎస్ పార్టీ కమిటీ ఇంచార్జ్ ల తో, ఎన్నికల వారియర్స్ తో రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ బోయినపల్లివినోద్‌కుమార్ ేశమయ్యారు.గురువారం సిరిసిల్ల జిల్లా బీ ఆర్ ఎస్ పార్టీ కార్యాలయంలో సిరిసిల్ల అసెంబ్లీ ఎన్నికల బీ ఆర్ ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కల్వకుంట్ల తారక రామారావు ( కే.టీ.ఆర్. ) భారీ మెజారిటీతో విజయం సాధించేందుకు పోలింగ్ బూత్ స్థాయి.ఎన్నికల వారియర్స్ కు పోల్ మేనేజ్మెంట్ పై, పోలింగ్ సమయంలో ఎలాంటి వ్యూహాలు అనుసరించాలి, అమలు చేయాల్సిన విధివిధానాలు, గురుతర బాధ్యతలను ఎలా నిర్వర్తించాలి అన్న అంశాలను వినోద్ కుమార్ వివరించారుఅసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో బి.ఆర్.ఎస్ పార్టీ ప్రకటించిన స్టోలోని అంశాలను ప్రజలకు సవివరంగా ంచాలని వినోద్ కుమార్ పోలింగ్ వారియర్స్ కు తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే అమలుచేసిన,ేస్తున్న అభివృద్ధి ్యక్రమాలు, సంక్షేమ పథకాల గురించి ఇంటింటికి వెళ్లి ప్రజలకు మరోసారి గుర్తుచేయాలని వినోద్ కుమార్ పోలింగ్ వారియర్స్ కు సూచించారు.పార్టీ ఆవిర్భావం నుంచి ఇప్పటి వరకు సాగిన ఉద్యమ, ప్రభుత్వ పాలన, సాధించిన విజయాలు, ఇంకా సాధించాల్సి ఉన్న అంశాలను వినోద్ కుమార్ సుదీర్ఘంగా వివరించారు.పోలింగ్ బూత్ లలో వారియర్స్ అప్రమత్తంగా ఉండాలని, ఆయా పోలింగ్ బూత్ ల పరిధిలో ఉన్న ఓటర్స్ అందరూ ఓటు హక్కు వినియోగించుకునేల ప్రత్యేక చొరవ తీసుకోవాలని, ఓట్లు బీ ఆర్ ఎస్ పార్టీకి అనుకూలంగా పడేలా చర్యలు తీసుకోవాలని ,రాష్ట్ర మున్సిపల్, ఐటీ, పరిశ్రమల శాఖల మంత్రి కే టీ ఆర్ ను గతం కన్నా భారీ మెజారిటీతో గెలిపించుకోవాలని, అందు కోసం ప్రతి ఒక్కరూ క్షేత్ర స్థాయిలో కంకణ బద్దులై కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో బీ ఆర్ ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య, టేస్కాబ్ చైర్మన్ కొండూరు రవీందర్ రావు, మాజీ ఎమ్మెల్యే మోహన్ రెడ్డి, మూడు మండలాల పార్టీ పోలింగ్ బూత్ ఇంచార్జీలు, పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# మాయమాటలు చెప్పే కాంగ్రెస్‌కు ఓటు వేయకండి

**-ఓయూ జేఏసీ నాయకులు**



**రామగిరి (పెద్దపల్లి జిల్లా) నవంబర్ 16 అక్షరం న్యూస్:** కాంగ్రెస్ పార్టీ చెప్పే మాయ మాటలు నమ్మి ఓటు వేస్తే ఆగమైపోతామని ఓయూ జేఏసీ నాయకులు పిలుపునిచ్చారు. గురువారం రామగిరి మండలం సెంటినారి కాలనీ లోని సాయిరాం గార్డెన్ లో ఏర్పాటు చేసిన పత్రిక విలేకరుల సమావేశంలో ఓయూ జేఏసీ చైర్మన్ వేల్పుల కుమార్ మాట్లాడుతూ కొట్లాడి సాధించుకున్న రాష్ట్రంలో సీఎం కేసీఆర్ సంక్షేమ పాలనలో తెలంగాణ అభివృద్ధి పథంలో దూసుకెళు ్తన్నదని, దాన్నిచూసి ఓర్వలేక కల్లబొల్లి మాటలతో నియోజకవర్గ ప్రజలను మభ్యపెడుతున్నారని ఎద్దేవా చేశారు. దీన్ని ప్రజలు గమనించాలని వారు కోరారు. మంథని నియోజకవర్గ అభివృద్ధికి పాటుపడే పుట్ట మధును భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని గెలిచినాక హైదరాబాదుకు మకం మార్చే సారును పర్మినెంట్ గా హైదరాబాదులోనే ఉంచాలని అన్నారు... ఓయూ విద్యార్థుల పై కపట ప్రేమ చూపిస్తున్న రేవంత్ రెడ్డి విద్యార్థి విభాగానికి ఎన్ని సీట్లు ఇచ్చారని ప్రశ్నించారు..కొట్లాడి తెలంగాణ సాధించుకుని అభివృద్ధివైపు అడుగులు వేస్తున్న క్రమంలో మాయాకూటమికి కాంగ్రెస్ కు అధికారమిస్తే తెలంగాణ మళ్లీ చీకటి రాజ్యమవుతుందని వారు అన్నారు. ఓటు వేసేటప్పుడు ఆలోచించి ఓటు వేయాలని వారు తెలిపారు.. ఇక్కడ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యమకారులకు విద్యార్థులకు పెద్ద పీట వేసి అండగా నిలుస్తుందని వారు అన్నారు. తెలంగాణ ఉద్యమం కోసం కొట్లాడి ఆనాడు విద్యార్థులు జైలు జీవితం అనుభవిస్తా ఉంటే ఏ ఒక్క నాయకుడు వచ్చి పట్టించుకునే దాఖలు లేవు ఇప్పుడు ఎన్నికల కోసం వచ్చి కల్లబొల్లి మాటలు చెప్పితే ఎవరు నమ్మరు అని పుట్ట మధు గెలుపు కోసం ప్రతి ఇంటి కడప తిరి కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన కుట్రలను బట్టబయలు చేసి బీసీ అభ్యర్థి పుట్ట మధు గెలుపు కోసం పనిచేయుటకు ఓయూ జేఏసీ విద్యార్థులు రావడం జరిగిందని వారు అన్నారు. ఇప్పటికైనా మేధావులు, ప్రజలు, విద్యార్థులు ఆలోచించి ఓటు వేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు రామచందర్, గంగుబాయి, శ్రీనివాస్, మధు పాల్గొన్నారు.

# కేటీఆర్ రోడ్ షోను విజయవంతం చేయండి

**- నాయకులు,కార్యకర్తలు,ప్రజలకు బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కోరుకంటి చందర్ పిలుపు.**



**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/నవంబర్ 16/అక్షరం న్యూస్:** ఈనెల 18న,శనివారం గోదావరిఖనిలో జరుగనున్న ఐటి,పురపాలకశాఖ మంత్రి, బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ రోడ్ షో ను విజయవంతం చేయాలని రామగుండం బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి, ఎమ్మెల్యే కోరుకంటి చందర్ ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు,మేధావులను,ప్రజలను కోరారు. స్థానిక చౌరస్తా సమీపంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు .కేటిఆర్ పర్యటన వివరాలను వెల్లడించారు.పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ పట్టణ ప్రగతి పథకం కింద రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ అభివృద్ధి కోసం అనేక నిధులు కేటాయించారని, టియూఎఫ్ఐడిసి కింద ఇటీవలనే 100కోట్ల నిధులు కేటాయించారన్నారు.గత పాలకులు ఇక్కడి బొగ్గు,నీళ్ళు,విద్యుత్,తదితర వనరులు ఇతర ప్రాంతాలకు తరలించి అక్కడ పరిశ్రమలు స్థాపించారే గాని,ఇక్కడి నిరుద్యోగ యువతను పట్టించుకో లేదన్నారు.ఉద్యమ నాయకుడిగా తనను గెలిపించిన ప్రజల కోసం ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలో, మంత్రి కేటీఆర్ సహకారంతో ఈ ప్రాంతాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకు వెళ్తున్నానన్నారు.తన విజ్ఞప్తిమేరకు ఐటీ, ఇండస్ట్రియల్ కారిడార్ గా ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయడం కోసం కేటిఆర్ గత పర్యటనలో ఐటీ, ఇండస్ట్రియల్ పార్క్ లకు శంకుస్థాపన చేసారన్నారు. అంతర్గాంలో 102 ఎకరాలలో ఇండస్ట్రియల్ పార్క్, గోదావరిఖనిలో ఎకరం 20గుంటలలో 30కోట్లతో ఐటి పార్క్ నిర్మాణం కాబోతున్నాయన్నారు.తనను భారీ మెజారిటీతో మళ్ళీ గెలిపిస్తే రామగుండం నియోజక వర్గాన్ని దత్తత తీసుకొని మరింత అభివృద్ధి చేస్తానని కేటీఆర్ మాట ఇచ్చారన్నారు.రాష్ట్ర మంత్రి కేటీఆర్ మూడవసారి గోదావరిఖనికి రానున్నారని,శనివారం ఉదయం 10గంటలకు పోలీస్ కమిషనరేట్ గ్రౌండ్ లో చాపర్ ద్వారా దిగి,రోడ్డు మార్గం ద్వారా ఖని ప్రధాన చౌరస్తాకు చేరుకుంటారని, ప్రధాన చౌరస్తాలో ప్రసంగిస్తారని తెలిపారు.మున్సిపల్ కార్యాలయం టి జంక్షన్ నుండి చౌరస్తా వరకు కొనసాగే రోడ్ షోకు బిఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు,నాయకులు, కార్యకర్తలు వేలాదిగా తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు.సమావేశంలో నగర మేయర్ బంగి అనిల్ కుమార్,డిప్యూటీ మేయర్ నడిపెల్లి అభిషేక రావు,నాయకులు,పిటి స్వామి,నడిపెల్లి మురళీధర్ రావు,తోడేటి శంకర్ గౌడ్,నారాయణదాసు మారుతి, గోపు ఐలయ్య యాదవ్,మెతుకు దేవరాజ్,అచ్చ వేణు, గుంపుల ఓదెలు యాదవ్,దాసరి ఎల్లయ్య, జక్కుల తిరుపతి,సింహాచలం రత్నాకర్,చిప్ప రాజేశం తదితరులు పాల్గొన్నారు.

## దాసరి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిక



**పెద్దపల్లి టౌన్ నవంబర్ 16 అక్షరం న్యూస్:** పెద్దపల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పెద్దపల్లి పట్టణంలోని 11 వ వార్డు కి చెందిన కాంగ్రెస్ పార్టీకి చెందిన యూత్ కాంగ్రెస్ మాజీ మండలాధ్యక్షుడు ఎండి యాకుబ్ పెద్దపల్లి నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి దాసరి మనోహర్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు అనంతరం జూలపెల్లి మండలం వెంకట్రావుపల్లి గ్రామానికి చెందిన బీజేపీ మరియు కాంగ్రెస్ పార్టీ కి చెందిన నాయకులు మహంకాళి రత్నం కొమ్మ సది దాడి మల్లయ్య మల్లెత్తుల కొంరయ్య అంజయ్య అజయ్ మహంకాళి చిన్న రాజయ్య తిరుపతి బాపు లచ్చన్న రవి ఐలయ్య కుమార్ లింగయ్య లు పెద్దపల్లి నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి దాసరి మనోహర్ రెడ్డి గారి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు వారికి కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో మార్కెట్ ఛైర్మెన్ జడల సురేందర్ కౌన్సిలర్ పూదరి చంద్రశేఖర్ వైద శ్రీనివాస్ పూదరి చందు అజ్మత్ మహబూబ్ మహమ్మద్ సలీం యాకుబ్ ఎంపీటీసీ పల్లె స్వరూప ప్రసాద్ మచ్చ యాదగిరి బదుగు ఈశ్వర్ గ్రామ శాఖ అధ్యక్షులు మల్లయ్య కొమ్మ సతీష్ తదితరులున్నారు

## రాష్ట్ర స్థాయి బాలల సైన్స్ కాంగ్రెస్‌కి ఎంపికైన గాయత్రి విద్యార్థులు



**పెద్దపల్లి టౌన్ నవంబర్ 16 అక్షరం న్యూస్:** 31వ జాతీయ బాలల సైన్స్ కాంగ్రెస్ లో భాగంగా ఇటీవల పెద్దపల్లి లో నిర్వహించిన జిల్లా స్థాయి పోటీల్లో పెద్దపల్లి పట్టణంలోని గాయత్రి విద్యానికేతన్ కి చెందిన 9వ తరగతి విద్యార్థినులు ఉప్పు వైష్ణవి శిఫానా అంజుమ్ లు "ఆరోగ్యం, శ్రేయస్సు కోసం పర్యావరణ వ్యవస్థను అర్థం చేసుకోవడం" అనే ప్రధాన అంశంలో భాగంగా "సహజ ఎరువులు" అనే ఉప అంశంపై చేసిన ప్రయోగం రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు గాయత్రి విద్యా సంస్థల ఛైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ తెలిపారు. గురువారం రోజున డీఈఓ కార్యాలయంలో జిల్లా విద్యాధికారి జగన్మోహన్ రెడ్డి చేతుల మీదుగా విద్యార్థినులు గైడ్ టీచర్ రేష్మా లు ప్రశంసా పత్రాలు అందుకున్నారని ఈ సందర్భంగా ఆయన విద్యార్థులను గైడ్ టీచర్స్ రేష్మా సదానందం లను అభినందిస్తూ ఇంకా బాగా కృషి చేసి జాతీయ స్థాయికి కూడా ఎంపిక కావాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ రజనీ శ్రీనివాస్ ప్రిన్సిపాల్ విజయ్ రజియుద్దీన్ నవీన్ పాల్గొన్నారు

## ప్రచారం నిర్వహించిన కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి సతీమణి



**సుల్తానాబాద్,(పెద్దపల్లి జిల్లా), నవంబరు16, అక్షరం న్యూస్:** సుల్తానాబాద్ మున్సిపల్ పరిధి లోని ఐదో వార్డు లో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి విజయ రమణారావు సతీమణి శ్రీమతి పావని, స్థానిక నాయకులు,పట్టణ కౌన్సిలర్ల తో కలసి కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు పథకాలను ప్రజలకు వివరిస్తూ ఇంటింటికి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ సంక్షేమ పథకాలను ప్రజలు, అభినందిస్తున్నారని,తామంతా కాంగ్రెస్ వెంట ఉంటామని ప్రజలు భరోసా ఇస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, ముస్తఫా, ముత్యాల రవీందర్,అమిరి శెట్టి తిరుపతి, రఫీక్, అబ్బయ్య గౌడ్, కార్యకర్తలు, మహిళా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రచారం నిర్వహించిన మున్సిపల్ చైర్ పర్సన్



**సుల్తానాబాద్,(పెద్దపల్లి జిల్లా), నవంబరు 16, అక్షరం న్యూస్:** సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలోని నాలుగవ, ఐదవ వార్డులలో గురువారం రోజు మున్సిపల్ చైర్ పర్సన్ ముత్యం సునీత రమేష్ గౌడ్, కౌన్సిలర్ పారుపల్లి జ్ఞానేశ్వరితో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించారు.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ ముత్యం సునీతా రమేష్ గౌడ్ మాట్లాడుతూ ప్రజల నుంచి మంచి స్పందన వస్తుందని ,ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలు గమనిస్తున్నారని, బి.ఆర్.ఎస్. పార్టీని తప్పకుండా గెలిపిస్తామని ప్రజలు హామి ఇస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో సుల్తానాబాద్ బి.ఆర్.ఎస్. నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో బస్టాండ్స్,రైల్వే స్టేషన్స్,లాడ్జిలలో ఆకస్మిక తనిఖీలు



**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/నవంబర్ 16/అక్షరం న్యూస్:** రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలదృష్ట్యా,ఎన్నికల నియమావళి అమల్లో ఉన్నందున ప్రశాంతమైన వాతావరణం లో ఫ్రీ అండ్ ఫేర్ ఎన్నికలు జరిగేందుకు ఏలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా,హింసాత్మక సంఘటనలు చోటు చేసుకోకుండా,ఎన్నికలను ప్రభావితం చేసే, ప్రజలను ప్రలోభాలకు గురిచేసే మద్యం, డబ్బు, వస్తువుల అక్రమ రవాణాకు అవకాశం లేకుండా శాంతియుతంగా జరిగే విధంగాకట్టుదిట్టమైన ముందస్తు భద్రత చర్యలలో భాగంగా రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోనీ పెద్దపల్లి,మంచిర్యాల జోన్ పరిధిలోనీ బస్ స్టాండ్స్, రైల్వే స్టేషన్స్,లాడ్జ్ లను, వాహనాలను ఆకస్మికంగా తనిఖీ లు విస్తృతస్థాయిలో వాహన తనిఖీలు చేపడుతున్నామని రామగుండం పోలీస్ కమిషనర్ రెమా రాజేశ్వరి ఐపిఎస్.,(డిఐజి) తెలిపారు.ఎన్నికలు ముగిసే వరకు ఈ ఆకస్మిక తనిఖీ లు కొనసాగుతాయన్నారు.ఎన్నికల నియమావళి ఉల్లంఘించి అక్రమ రవాణాకు పాల్పడిన,మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ నియమాలు అతిక్రమించిన ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.నిష్పక్షపాతంగా, పారదర్శకంగా, ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా చూడడమే ముఖ్య ఉద్దేశం అన్నారు.

## ఎమ్మెల్యే కోరుకంటితో మాకు న్యాయం జరిగింది

**- ఆర్.ఎఫ్.సి.ఎల్ కార్మికులు... బాధితుల వెల్లడి.**



**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/నవంబర్ 16/అక్షరం న్యూస్:** రామగుండం శాసనసభ్యులు కోరుకంటి చందర్ ద్వారానే తమకు న్యాయం జరిగిందని ఎమ్మెల్యే కృషితోనే తమ డబ్బులు తిగిగి వచ్చాయని ఆర్.ఎఫ్.సి.ఎల్ కార్మికులు,బాధితులు తెలిపారు. గురువారం ఎమ్మెల్యే ని కార్మికులు కలసి కోరుకుంటి చందర్ నీ కలిసి మద్ధతు తెలిపారు.ఎమ్మెల్యే కృషి వలనే ఆర్.ఎఫ్.సి.ఎల్ మోసపోయిన వారికి కాంట్రాక్టుల వద్ద నుండి న్యాయం జరిగిందన్నారు. ఎమ్మెల్యే గెలుపు కోసం పని చెస్తామని చెప్పారు.

# సజావుగా పోలింగ్ నిర్వహణకు పకడ్బంది ఏర్పాట్లు

**- కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ముజమ్మిల్ ఖాన్**

**- పోలింగ్ కేంద్రాలలో కనీస మౌళిక వసతుల కల్పన**

**- నవంబర్ 21, 22 న పారదర్శకంగా ఇంటి వద్ద ఓటింగ్ పూర్తి చేయాలి**

**- ప్రతి ఓటరుకు ఓటరు స్లిప్పులు అందేలా పటిష్ట కార్యాచరణ**

**- ఎన్నికల నిర్వహణపై ఎన్నికల పరిశీలకులతో కలిసి సంబంధిత అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్**



**పెద్దపల్లి ప్రతినిధి, నవంబర్ -16 అక్షరం న్యూస్:** జిల్లాలో జరిగే అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ సజావుగా నిర్వహించేందుకు పకడ్బంది ఏర్పాట్లు చేసినట్లు కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ముజమ్మిల్ ఖాన్ అన్నారు. గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశం మందిరంలో కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ముజమ్మిల్ ఖాన్ రామగుండం అసెంబ్లీ నియోజకవర్గం ఎన్నికల సాధారణ పరిశీలకులు రాజేష్ సింగ్ రానా, పెద్దపల్లి, మంథని అసెంబ్లీ నియోజకవర్గాల ఎన్నికల సాధారణ పరిశీలకులు శ్రీధరన్, పెద్దపల్లి అసెంబ్లీ నియోజకవర్గం ఎన్నికల వ్యయ పరిశీలకులు ఆశీష్ యాదవ్ , మంథని, రామగుండం అసెంబ్లీ నియోజకవర్గాల ఎన్నికల వ్యయ పరిశీలకులు సునిల్ శ్రీవాత్సవ్, పోలీస్ పరిశీలకులు, రామగుండం పోలీస్ కమిషనర్ రెమా రాజేశ్వరిలతో కలిసి సంబంధిత అధికారులతో ఎన్నికల నిర్వహణపై సమావేశం నిర్వహించారు.

లికలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ,లి జిల్లాలో పెద్దపల్లి, మంథని, రామగుండం మూడు అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో మొత్తం 837 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని, వీటిలో 130 పోలింగ్ కేంద్రాలు భూపాల్ పల్లి జిల్లా పరిధిలోని 5 మండలాలలో ఉన్నాయని, ప్రతి పోలింగ్ కేంద్రాలలో త్రాగునీరు, విద్యుత్తు, దివ్యాంగుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేయడం జరిగిందని కలెక్టర్ పేర్కొన్నారు. అసెంబ్లీ ఎన్నికల నిర్వహణ సందర్భంగా ఎన్నికల కోడ్ ఉల్లంఘనలపై తదుపరి చర్యలు తీసుకునేందుకు వీలుగా కంట్రోల్ రూమ్, అవసరమైన అకౌంటింగ్ బృందాలు, స్టాటిక్ సర్వేలెన్సు, వీడియో సర్వేలెన్సు, ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందాలు ఏర్పాటు చేశామని అన్నారు. సామాజిక మాధ్యమాల్లో సైతం విద్వేష ప్రసంగాలు, ఎన్నికల కోడ్ ఉల్లంఘనలను పరిశీలిస్తున్నామని, సామాజిక మాధ్యమాల ఉల్లంఘనలను గుర్తించి ఎఫ్.ఐ.ఆర్ లను నమోదు చేసినట్లు తెలిపారు. భారత ఎన్నికల కమీషన్ 80 ఏళ్లు పై పడ్డ వృద్ధులకు, దివ్యాంగులకు ఇంటి వద్ద నుంచి ఓటు హక్కు వినియోగించుకునే అవకాశం కల్పించిందని, నవంబర్ 21, నవంబర్ 22 తేదీలలో రిటర్నింగ్ అధికారి సదరు ఓటర్ల ఇంటి నుంచి ఓటు హక్కు స్వీకరించేందుకు బృందాలను వీడియోగ్రఫీతో కలిపి పంపుతారని, రాజకీయ పార్టీల ప్రతినిధులు సైతం హాజరు కావచ్చు అని కలెక్టర్ తెలిపారు. భారత ఎన్నికల కమిషన్ 13 రకాల అత్యవసర సేవా విభాగంలో పనిచేసే వారికి పోస్టల్ బ్యాలెట్ ఓటు హక్కు కల్పించిందని, వీరి కోసం రిటర్నింగ్ అధికారి కార్యాలయం వద్ద ఒక తేదీని నిర్ణయించి, ఆరోజు పోస్టల్ ఓటింగ్ సెంటర్ ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు.ఓటర్ స్లిప్పుల పంపిణీపై ఎన్నికల కమిషన్ ప్రత్యేక దృష్టి సారించిందని, ప్రతి ఓటరుకు ఓటరు స్లిప్పు అందించేలా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. మంథని అసెంబ్లీ నియోజకవర్గంలో ఓటర్ సమాచార స్లిప్పులలో సమయం తప్పుగా ప్రచురించబడిందని దాన్ని సవరించి పంపిణీ చేస్తామని, పెద్దపల్లి, రామగుండం నియోజక వర్గాల పరిధిలో ఓటర్ సమాచార స్లిప్పుల పంపిణీ ప్రారంభించామని అన్నారు. లిరామగుండం అసెంబ్లీ నియోజకవర్గ ఎన్నికల సాధారణ పరిశీలకులు రాజేష్ సింగ్ రానా మాట్లాడుతూ,లి జిల్లా వ్యాప్తంగా ఇప్పటివరకు ఎన్నికల కోడ్ ఉల్లంఘనలపై ఎఫ్.ఐ.ఆర్ లు నమోదయ్యాయని, ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో ఫ్లయింగ్ స్క్వాడ్, స్టాటిక్ సర్వేలన్స్ బృందాలు మరింత విస్తృతంగా విధులు నిర్వహించాలని అన్నారు. బ్యాంకుల్లో లావాదేవీలను పరిశీలించాలని, అనుమానాస్పద లావాదేవీల సమాచారాన్ని ప్రతిరోజు రిటర్నింగ్ అధికారులకు, జిల్లా ఎన్నికల అధికారికి అందజేయాలని లీడ్ బ్యాంక్ మేనేజర్ కు సూచించారు.పోలింగ్ కేంద్రాలలో అవసరమైన మౌళిక వసతులు కల్పించాలని, ఓటింగ్ కంపార్ట్మెంట్ ఏర్పాటు చేసే సమయంలో ఓటు గోప్యత పరిరక్షించేలా చర్యలు తీసుకోవాలని, నవంబర్ 21, 22న ఇంటి వద్ద నుంచి సేకరించే ఓట్ల ప్రక్రియ పూర్తి పారదర్శకంగా, నిబంధనల మేరకు జరగాలని అన్నారు. ఎన్నికల పోలింగ్ విధులు నిర్వహించే సిబ్బందికి భోజనం, రవాణా సదుపాయాలు కల్పించాలని అన్నారు.ఎన్నికల వ్యయ పరిశీలకులు మాట్లాడుతూ, సాధారణ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలిగించకుండా తనిఖీ ప్రక్రియ చేపట్టాలని, జిపిఎస్ కెమెరాలు, సిసి కెమెరాలు 24 గంటలు పని చేసే విధంగా చర్యలు తీసుకోవాలని, వివిధ అభ్యర్థులు రాజకీయ పార్టీలు నిర్వహించే సభలు, ర్యాలీలను పూర్తిస్థాయిలో రికార్డు చేయాలని సూచించారు. ఈ సమావేశంలో డిసిపి ఎం.చేతన, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రామగుండం రిటర్నింగ్ అధికారి జే. అరుణ శ్రీ, అదనపు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ లాల్, పెద్దపల్లి రిటర్నింగ్ అధికారి మధుమోహన్, మంథని రిటర్నింగ్ అధికారి హనుమా నాయక్, ఏ.సి.పిలు ఎడ్ల మహేష్, తుల శ్రీనివాస్ రావు, పోలీస్ అధికారులు, ఎఫ్.ఎస్.టి., ఎస్.ఎస్.టి., వి.ఎస్.టి., అకౌంటింగ్ అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా అభివృద్ధి ప్రదాత తుమ్మలను గెలిపించండి..

**- కాంగ్రెస్ నాయకులు తుమ్మల యుగంధర్, డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లి బాబు యాదవ్**



**ఖమ్మం/తల్లాడ నవంబర్ 16 (అక్షరంన్యూస్):** వ్యక్తిగత ప్రయోజనాలకు కాకుండా కేవలం ప్రజల సంక్షేమం అభివృద్ధి లక్ష్యంగా అభివృద్ధి పథంలో ఖమ్మం జిల్లాకు తెలంగాణలో ప్రత్యేక స్థానం కల్పించిన ఖమ్మం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తుమ్మల నాగేశ్వరరావు అత్యధిక మెజార్టీతో గెలిపించాల్సిందిగా కాంగ్రెస్ నాయకులు తుమ్మల యుగంధర్ డిసిసిబిడైరెక్టర్ జిల్లా గొర్రె ల పెంపకం దారుల సంఘం అధ్యక్షులు మేకల మల్లి బాబు యాదవ్ పిలుపునిచ్చారు. గురువారం ఖమ్మం కార్పొరేషన్ పరిధిలోని 7వ డివిజన్ టేకులపల్లి లో, యాదవ సంఘం ప్రముఖులు మరియు కాంగ్రెస్ ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న తుమ్మల యుగంధర్ , మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ అభివృద్ధికి మారుపేరైన తుమ్మల గెలుపు ఎప్పుడో ఖాయం అయిందని, మెజార్టీ ఎంత వస్తుందని పందెం కాచుకుంటున్నారని, తెలిపారు. దీనికి నిదర్శనంగా బి ఆర్ ఎస్ పార్టీ కార్పొరేటర్లు, ముఖ్య నాయకులు పార్టీ విధానాలు నచ్చక పార్టీ వీడి వెళు తున్నారు. నచ్చని వారు సమస్యల గురించి అభివృద్ధి గురించి ప్రస్తావించి ప్రశ్నిస్తే అక్రమ కేసులు బనాయించి, నీచమైన రాజకీయాలతో జైలుకు పంపడం బిఆర్ఎస్ నాయకుల అలవాటైతే రాజకీయ వర్గాలకు అతీతంగా కేవలం ప్రజా సంక్షేమం అభివృద్ధికి పట్టం కట్టే తుమ్మల ఎక్కడ? అని సూటిగా ప్రశ్నించారు. గతంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం యాదవ కురుమలను గొర్రెల సంఘాలుగా గుర్తించి, ఫెడరేషన్ ఏర్పాటు చేసిందని, హామీలు ఇవ్వకుండానే అనేక జీవోలు తెచ్చి సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిందని, హామీలు ఇచ్చి మాయమాటలతో మోసం చేసిన కెసిఆర్ ప్రభుత్వాన్ని గద్దె దించాలని మేనిఫెస్టోలో లేకున్నా ప్రజా సంక్షేమ అభివృద్ధి కోసం పాటుపడే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని గెలిపించాల్సిన అవసరం ఎంతైనా ఉందని, ఖమ్మం నగరంలో ప్రకాష్ నగర్ బ్రిడ్జి, బైపాస్ రోడ్డు నిర్మాణం, కొత్త బస్టాండు, లకారం ట్యాంక్ బండ్ ప్రతిపాదనలు, రోడ్ల వెడల్పు కార్యక్రమం, రఘునాథపాలెం కొత్త మండలం ఏర్పాటు లాంటి నగర అభివృద్ధి కార్యక్రమాలు తుమ్మల హయాంలోనే జరిగినవని, తుమ్మలనే గెలిపించుకుంటే నగరం మరింత అభివృద్ధి చెందే అవకాశం ఉందని, ఖమ్మం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తుమ్మలను అత్యధిక మెజార్టీతో గెలిపించాల్సిందిగా మల్లి బాబు యాదవ్ పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో చింతల ఉపేందర్, పొదిలి పెద్ద పాపారావు యాదవ్, పల్లెబోయిన చంద్రం, బమ్మిడి శ్రీనివాస్, పొదిలి బిక్షం యాదవ్, చిలకల ధనంజయ్, మాధవ్ రావు, పోతుల భూపతి, ఎస్.కె సమీరా రుప్పిని తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి గంగుల వక్స్ బోర్డ్ భూములు కబ్జా చేసావా.. లేదా..?

- రేకుర్తిలో పేద ముస్లింల ఇల్లులు కూల్చిన విషయంలో మంత్రి గంగుల ప్రమేయం ఉందా లేదా..?
- తప్పులు కప్పిపుచ్చుకోవడానికి మంత్రి గంగుల దరు సలాం పోయినవా..!
- ఎంఐఎం పార్టీ గంపగుత్తగా ఓట్లను అమ్ముకుంటుంది
- కాంగ్రెస్ అభ్యర్థి భూ కబ్జాదారుడు ...రౌడీషీటర్..
- ధర్మ రక్షకుడు, కార్యసాధకుడు బండి సంజయ్ కుమార్ ను గెలిపించండి..
- బిజెపి మైనార్టీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు అప్సర్ పాషా...



**కరీంనగర్ జిల్లా బ్యూరో,16 నవంబర్ (అక్షరం న్యూస్):** కరీంనగర్ అసెంబ్లీ పరిధిలో మంత్రి గంగుల కమలాకర్ ఆయన ఫామ్ హౌస్ కోసం వక్స్ బోర్డు భూములు కబ్జా చేశారని వస్తున్న ఆరోపణలపై, మంత్రి గంగుల కమలాకర్ బహిరంగంగా సమాధానం చెప్పాలని బిజెపి మైనార్టీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు అప్సర్ పాషా డిమాండ్ చేశారు. గురువారం కరీంనగర్లోని పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మంత్రి గంగుల కమలాకర్ ముస్లిం సమాజంతో చెలగాట మాడుతున్నా రన్నారు. వక్స్ బోర్డు భూములు కబ్జా చేయడం, రేకుర్తిలోని నిరుపేద ముస్లింల ఇల్లులను కూల్చివేసిన ఘటనలో మంత్రి ప్రమేయం ఉందని బాధితులంతా ఆరోపణలు చేయడం లాంటి ఘటనలు మైనార్టీల పట్ల మంత్రి చేస్తున్న దౌర్జన్యాలకు నిదర్శనం అన్నారు. మంత్రి గంగుల చేసిన తప్పులను కప్పిపుచ్చుకోవడానికి , ముస్లిం సమాజాన్ని మళ్లీ ఒకసారి మోసం చేయడానికి దరుసలంకు పోయి ఎంఐఎంతో లోపాయి ఒప్పందాలు చేసుకున్నారనీ ఆయన ఆరోపించారు. మంత్రి గంగుల చేసిన తప్పులను పట్టించుకోకుండా ఎంఐఎం పార్టీ ముస్లిం సమాజానికి మోసం చేసే విధంగా ప్రయత్నం చేస్తుందనన్నారు. ఎంఐఎం పార్టీ స్వలాభం కోసం మైనార్టీల ఓట్లను గంపగుత్తగా వేయించడానికి కుట్రలు చేస్తుందని, ఈ విషయంలో మైనార్టీలు అంతా జాగ్రత్తగా ఉండాలని ఆయన కోరారు. మంత్రి గంగుల కమలాకర్ ది మైనార్టీల పట్ల సవతి తల్లి ప్రేమ చూపుతారని, ఎన్నికల సమయంలోనే మైనార్టీలు ఆయనకు కనబడతారని విమర్శించారు. మైనార్టీల అభివృద్ధి కోసం మంత్రి కమలాకర్ ఇన్నేళ్లుగా ఏం చేశారని ఆయన ప్రశ్నించారు. మంత్రి గంగులనే మైనార్టీల సంపదను దోచుకున్నారని, దీనికి మైనారిటీలంతా తగిన గుణపాఠం చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. మంత్రి గంగుల కమలాకర్ తన స్వప్రయోజనాల కోసమే ఈ న్నేళ్లుగా పనిచేశారని, కబ్జాలు దౌర్జన్యాలనే ఆయన నమ్ముకున్నారన్నారని ఆరోపించారు. ఎంపీ బండి సంజయ్ కుమార్ కరీంనగర్ పార్లమెంట్ అభివృద్ధి కోసం ఎంతో కృషి చేశారనన్నారు. స్వప్రజనాల కోసం ఎంపీ బండి సంజయ్ కుమార్ ఎప్పుడు ఆలోచన చేయలేదని, నిరంతరం ప్రజా సంక్షేమం అభివృద్ధి కోసం పాటుపడిన గొప్ప నాయకుడు బండి సంజయ్ కుమార్ అన్నారు. మంత్రి గంగుల కమలాకర్ కు చిత్తశుద్ధి ఉంటే ఇన్నేళ్లుగా కరీంనగర్ చేసిన అభివృద్ధిపై, ఎంపీగా బండి సంజయ్ కుమార్ చేసిన అభివృద్ధిపై బహిరంగచర్చకు రావాలని ఆయన ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. అలాగే కాంగ్రెస్ అభ్యర్థి పై అనేక భూఆరోపణలు ఉన్నాయని , చట్టపరంగా రౌడీ షీటర్ గా ఉన్న వ్యక్తి పట్ల కరీంనగర్ అసెంబ్లీ ప్రజలు ఓటుతో తగిన గుణపాఠం చెప్పాలన్నారు. ధర్మ రక్షకుడు కార్యసాధకుడు ఎంపీ బండి సంజయ్ కుమార్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన ఈ సందర్భంగా కోరారు. విలేకరుల సమావేశంలో మైనార్టీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎండి ముజీబ్, రాష్ట్ర అధికార ప్రతినిధి బల్బీర్ సింగ్, జిల్లా అధ్యక్షుడు సమీ పర్వేజ్ , బషీరుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# ముస్తాబాద్‌లో గడప గడప కాంగ్రెస్ ప్రచారం



**రాజన్న సిరిసిల్ల /ముస్తా బాద్/నవంబర్-17(అక్షరం న్యూస్):** ముస్తా బాద్ మండల కేంద్రంలోని హరిజన కాలనీలో టౌన్ ప్రెసిడెంట్ గజ్జెల రాజు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నేతలు ఇంటింటి ప్రచారం నిర్వహించారు.కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీ పథకాలను వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎంపీటీసీ గుండెల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పేదల సంక్షేమం కోసమే పాటుపడుతుందని అన్నారు. అమలుకు సాధ్యమయ్యే పథకాలనే ప్రవేశపెడుతుందని, ప్రజలను మభ్యపెట్టే హామీలు ఇవ్వదని అన్నారు. చేతి గుర్తుకు ఓటు వేసి సిరిసిల్ల నియోజకవర్గ అభ్యర్థి కేకే మహేందర్ రెడ్డిని గెల్పించాలని కోరారుకాంగ్రెస్ పార్టీ 6 గ్యారంటీ పతకాలైన మహాలక్ష్మి పథకం, రైతు భరోసా, గృహ జ్యోతీ ఇందిరమ్మ ఇండ్లు, యువ వికాసం, చేయూత వంటి బృహత్తరమైన పథకాలను ప్రవేశ పెట్టింది అని అన్నారు బీఆర్ఎస్ వైఫల్యాల గురించి ప్రజలకు తెలియ జేశారు.కల్వకుంట్ల కుటుంబం మాటలకే పరిమితమని విమర్శించారు. సంక్షేమ పథకాల పేరుతో సీఎం కేసీఆర్ ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తోందని ధ్వజమెత్తారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపించుకొని తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ రుణాన్ని తీర్చుకుందామని అన్నారు. ఈ కార్యక్రమంలో బుర్ర రాములు గౌడ్,ఒరుగంటి తిరుపతి,దీటి నర్సింలు, అగుళ్ల రాజేశం, బండి శ్రీకాంత్ వెంకట్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత బియ్యం ఇచ్చిన ఘనత నరేంద్ర మోడీదే..

- కట్టంగూరి అనిల్ రెడ్డి



**రామగిరి (పెద్దపల్లి జిల్లా ) నవంబర్ 16 అక్షరం న్యూస్:** గురువారం రామగిరి మండలం భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో కల్వచర్ల గ్రామంలో గడపగడప ప్రచారం కు ప్రచారంలో భాగంగా ముఖ్య అతిథిగా వచ్చిన మంథని ప్రబరి అనిల్ రెడ్డి గారు పాల్గొని నరేంద్ర మోడీ గారి చిత్రపటానికి పాలాభిషేకం చేసి భారతదేశంలోనే ఉచిత బియ్యం ఇస్తున్న ఘనత భారత ప్రధాని నరేంద్ర మోడీ గారికే దక్కిందని కరోనా సమయంలో కరోనా టీకా మరియు రేషన్ బియ్య%శీ% 90 కోట్ల కుటుంబ ప్రజలకు ఉచిత బియ్యాన్ని అందజేసిన ఘనత నరేంద్ర మోడీ గారే అని అన్నారు...ఇప్పుడు జరిగే తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో డబుల్ ఇంజన్ సర్కార్ రావాలని మంథని నియోజకవర్గంలో భారతీయ జనతా పార్టీ ని గెలిపించాలని కోరారు. ఇద్దరికీ అవకాశం కల్పించిన మంథని ప్రజలు ఈసారి కొత్తగా వచ్చిన బీజేపీ మంథని ఎమ్మెల్యే అభ్యర్థి చంద్రుపట్ల సునీల్ రెడ్డి గారికి అవకాశం కల్పించాలని అన్నారు. భారతీయ జనతా పార్టీ అధికారంలోకి వస్తే తెలంగాణ ఇంకా అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కో కన్వీనర్ నాంపల్లి రమేష్. రామగిరి మండల ఇంచార్జ్ మోలుమూరి శ్రీనివాస్, చిలువేరు సతీష్,రాపర్తి సంతోష్, ఐటి సెల్ కన్వీనర్ తోట్ల రాజు, సీనియర్ నాయకులు ఇరుగురాల సంపత్ రైతులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## గడపగడపకు బీఆర్ఎస్ మ్యానిఫెస్టో..



**రాజన్న సిరిసిల్ల/ముస్తా బాద్/నవంబర్-17(అక్షరం న్యూస్):** ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో బీఆర్ఎస్ ప్రచారం జోరుగా సాగుతున్నది. ముస్తా బాద్ మండలం రామ లక్ష్మణ పల్లి గ్రామంలో గ్రామ సర్పంచ్ ధమ్మ రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో గడప గడప ఎన్నికల ప్రచారం నిర్వహించారు కారు గుర్తుకు ఓటు వేసి ఆల వెంకటేశ్వర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని బీఆర్ఎస్ కార్యకర్తలతో కలిసి ఇంటింటి ప్రచారం చేపట్టారు.సంక్షేమ పథకాలు గురించి ప్రజలకు వివరించారు.ప్రభుత్వ పథకాలు లబ్ది పొందిన కుటుంబాలు బీఆర్ఎస్ పార్టీకి అండగా నిలవాలని విజ్ఞప్తి చేశారు కార్యక్రమంలో సర్పంచ్, కార్యకర్తలు పాల్గొన్నారు

## ఖమ్మంలో పాడే మోసిన ఎంపీ వద్దిరాజు



**ఖమ్మం/తల్లాడ నవంబర్ 16 (అక్షరంన్యూస్):** ఖమ్మం పుర ప్రముఖులు, కాంగ్రెస్ నాయకులు తాళ్ళూరి హనుమంతరావు తమ్ముడు, వ్యాపారవేత్త రవి కుమారుడు రాకేష్ అకాల మరణం పట్ల రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.రాకేష్ మృతదేహాన్ని సందర్శించి ఆయన అంతిమ యాత్రలో ఎంపీ రవిచంద్ర పాల్గొని పాడే మోశారు. పట్టణంలోని ఆర్కాల బావి వద్ద రవి నివాసం నుంచి గురువారం మధ్యాహ్నం రాకేష్ అంతిమ యాత్ర మున్నేరు నది ఒడ్డున ఉన్న హిందూ శ్మశాన వాటిక వరకు కొనసాగింది. రాకేష్ తండ్రి రవి, పెదనాన్న హనుమంతరావు, వారి కుటుంబ సభ్యులను ఎంపీ రవిచంద్ర, మున్నూరుకాపు ప్రముఖులు ఆకుల గాంధీ, ఆకుతోట ఆదినారాయణ ఓదార్చారు, పరామర్శించారు. ఆయన అకాల మృతికి తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## ఎంపీ వద్దిరాజు పరామర్శ..

- నారాయణమ్మకు ఘన నివాళి అర్పించిన.. ఎంపీ వద్దిరాజు రవిచంద్ర



**ఖమ్మం/తల్లాడ నవంబర్ 16 (అక్షరంన్యూస్):** జూలూరుపాడుకు చెందిన ఏవీఆర్ ఫంక్షన్ హాల్ యజమాని అరిగెల రామారావు మాతృమూర్తి నారాయణమ్మ మృతి పట్ల రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు.ఆమె గుండెపోటుకు గురై బుధవారం సాయంత్రం అకాల మృత్యువుకు లోనయ్యారు.విషయం తెలియగానే ఎంపీ రవిచంద్ర గురువారం ఉదయం జూలూరుపాడు లోని వారి నివాసానికి వెళ్లి ఆమె చిత్రపటానికి పూలుజల్లి శ్రద్ధాంజలి ఘటించారు. నారాయణమ్మ కుమారులు వెంకటేశ్వర్లు, రామారావు, నర్సింహారావు, వారి కుటుంబ సభ్యులు, బంధుమిత్రులను ఎంపీ వద్దిరాజు పరామర్శించారు. ఆమె పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థించారు. ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర వెంట మున్నూరుకాపు సంఘం ప్రముఖులు ఆకుతోట ఆదినారాయణ, బాపట్ల మురళి,చిన్నంశెట్టి రంగారావు, నారా వెంకట్,వరికూటి రామారావు తదితరులు ఉన్నారు.

## అన్ని దానాల కల్లా అన్నదానం మిన్న..

**- వైరా లైన్స్ క్లబ్ అధ్యక్షుడు పెనుగొండ ఉపేందర్ రావు**



**ఖమ్మం/ వైరా నవంబర్ 16 (అక్షరంన్యూస్):** అన్ని దానాల్లో కన్నా అన్నదానం మిన్న అని , అవసరం ఉన్నవారికి ఆకలితో, అలమటించే వారికి అన్నదానం చేయటం గొప్ప వరమని లయన్స్ క్లబ్ వైరా అధ్యక్షులు పెనుగొండ ఉపేంద్ర రావు అన్నారు. వైరా ఎంపీడీవో ఆఫీస్ నందు సిరిపురం గ్రామ వాస్తవ్యులు తూము చంద్రశేఖర్, జయ ప్రకాష్ గార్ల దాతృత్వంతో లయన్స్ క్లబ్ మీల్స్ అండ్ వీల్స్ కార్యక్రమంలో భాగంగా వైరా ఎంపీడీవో ఆఫీస్ పరిసర గ్రామస్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడమైనది ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు పెనుగొండ ఉపేంద్రరావు జిల్లా ఎఫ్. డబ్ల్యూ. సి కోఆర్డినేటర్ కొమ్మినేని భారతి, నంబూరు శ్రీనివాసరావు, లలిత కుమారి లతీఫ్, సైదా, మాలతి ఎంపీడీవో ఆఫీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అప్పుల బాధతో యువకుడి బలవన్మరణం

**- మానేరులో దూకి ఆత్మహత్య**



**రాజన్న సిరిసిల్ల / స్టాపర్/ నవంబర్- 16 (అక్షరం న్యూస్):**సిరిసిల్ల పట్టణం 25వ వార్డు పద్మనగర్ కు చెందిన మంగళంపల్లి సాయి చందు(32) అనే యువకుడుజిల్లా ంద్రంలోని మానేరు కరకట్ట వద్ద నీటిలో దూకి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. వివరాల్లోకెళ్తే గత రాత్రి సాయి తన అప్పుల గురించి కుటుంబ సభ్యులకు వివరించగా కుటుంబ సభ్యులు అతనికి ధైర్యం చెప్పారని, అయితే సాయి రాత్రి భోజనం చేసి ఇంటి నుండి బయటకు వెళ్లి తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు ఆందోళన చెందారు. మర్నాడు ఉదయం అతని గురించి వెతకగా మానేరు కరకట్ట వద్ద బైక్ ఉండడంతో ఆత్మహత్యకు పాల్పడ్డాడని అనుమానంతో పోలీసులకు సమాచారం అందించగా ఉదయం మానేరులో సాయి మృతదేహం కనిపించింది. మృతుడి భార్య ఉష ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. మృతునికి భార్య ఉష, ఇద్దరు కూతుళ్లు వైష్ణవి, అక్షర ఉన్నారు. ఆటో నడుపుకుంటూ జీవనం సాగిస్తున్న సాయి చందు కుటుంబాన్ని ప్రభుత్వపరంగా ఆదుకోవాలని కోరుతున్నారు.

## కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతున్న చేరికలు



**రాజన్న సిరిసిల్ల/ స్టాపర్/ నవంబర్ -16 (అక్షరం న్యూస్):** తంగళ్ళపల్లి మండలం చిన్న లింగాపూర్ గ్రామం నుండి 30 మంది గ్రామస్తులు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కేకే మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో పార్టీలో చేరారు వీరికి కేకే మహేందర్ రెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. బిఆర్ఎస్ పార్టీపై ప్రజలందరూ అసహనంతో ఉన్నారని చేరికలే ఉదాహరణ అని పేర్కొన్నారు. వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని సంబంధం వర్గాలకు సమన్యాయం జరగనుందని కేకే మహేందర్ రెడ్డి తెలిపారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి తనను భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఎన్నికల ఖర్చు కోసం కిడ్డి బ్యాంక్ డబ్బులు :కేకే మహేందర్ రెడ్డి గెలుపు కోరుతూ బస్వాపూర్ గ్రామానికి చెందిన చిన్నారులు తమ కిడ్డీ బ్యాంకులో దాచుకున్న డబ్బు ఎన్నికల ఖర్చు కోసం విరాళంగా అందజేశారు.

# సిరిసిల్ల మజీద్ కమిటీ మాజీ అధ్యక్షుడు కాంగ్రెస్‌లో చేరిక

**- ముస్లిం మైనార్టీలు అంటే కేవలం ఆ నలుగురేనా?**

**- ముస్లిం ప్రజలందరూ చేయి గుర్తుపై ఓటు వేయండి**

**- మొహమ్మద్ ముస్తఫా**



**రాజన్న సిరిసిల్ల టౌన్/16, నవంబర్ (అక్షరం న్యూస్):**
సిరిసిల్ల మజీద్ కమిటీ మాజీ అధ్యక్షులు మొహమ్మద్ ముస్తఫా అలియాస్ ఖైరాత్ బాయ్ నిన్న కేకే మహేందర్ రెడ్డి ఆధ్వర్యం లో రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగావిలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత తొమ్మిదేళ్లలో కేటీఆర్ ముస్లిం మైనారిటీ లను పట్టించుకోకుండా కేవలం ఓటు బ్యాంకుగా మాత్రమే చూశారని అన్నారు. రెండుసార్లు మంత్రి పదవి చేపట్టిన కేటీఆర్ ఇప్పటికీ మాకు షాదీ ఖానాను వినియోగంలోకి తేలేకపోయారని అన్నారు. కనీసం మమ్మల్ని పలకరించ లేదని అన్నారు. రంజాన్ బక్రీద్ పండుగ లకు ఈద్గాలకు రాలేదని అన్నారు. కరోనా కష్ట సమయంలో కూడా చనిపోతే ఓదార్చ లేదని అన్నారు. కనీసం ముస్లిం మైనార్టీ లతో ఈ తొమ్మిదేళ్లలో ఒక మీటింగ్ ఏర్పాటు చేసిన లోన్లు కూడా ఇవ్వలేదని అన్నారు. ఇఫ్తార్ పార్టీల కోసం రాలేదని అన్నారు. ముస్లిం మైనార్టీలు అంటే కేవలం ఆ నలుగురేనా అని ఆయన ప్రశ్నించారు. ఈ సందర్భంగా ఆయన కాంగ్రెస్ పార్టీలో చేరుతూ అధికారంలోకి రాగానే కాంగ్రెస్ తో మైనారిటీల అభివృద్ధి కోసం పాటుపడతానని, కేకే మహేందర్ రెడ్డితో దగ్గరుండి పనులు చేయించుకుం టానని అన్నారు. సిరిసిల్ల నియోజకవర్గం లో ముస్లిం ప్రజలందరూ చేయి గుర్తుపై ఓటు వేసి కేకే మహేందర్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఇట్టి కార్యక్రమంలో ఎమ్మెల్యే అభ్యర్థి కేకే మహేందర్ రెడ్డి, మహమ్మద్ ఫరీద్ ,ఖాజా మొయినుద్దీన్, అహ్మద్ ఖాన్, ఆరిఫ్, నయీమ్, అబ్దుల్ అఫ్ఫాన్, అబ్దుల్ రఫీక్, కాజా అమన్ లు పాల్గొన్నారు.

# బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి సమక్షంలో బీఎస్పీలో చేరిన బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ పార్టీల నాయకులు

**- బీఎస్పీలో చేరిన ఆట్లా లక్ష్మణ్ యాదవ్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి దాసరి ఉష**



**పెద్దపల్లి టౌన్ నవంబరు 16 అక్షరం న్యూస్:** బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి దాసరి ఉష గారి సమక్షంలో బీఎస్పీలో చేరిన బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ పార్టీల నాయకులు కండువా కప్పి పార్టీలోకి దాసరి ఉష ఆహ్వానించారు. బీజెపి నుండి జుల్లపల్లి మండల జడ్పిటిసిగా పోటీ చేసి 5000 ఓట్లతో (ద్వితీయ స్థానం) ఉన్న ఆట్ల లక్ష్మణ్ యాదవ్ నేడు బీఎస్పీలో చేరారు మరియు ఓబీసీ మోర్చా పెద్దపల్లి జిల్లా కార్యదర్శి చౌదరి తిరుపతి యాదవ్ బీఎస్పీ కండువా కప్పుకోవడం జరిగింది తీన్మార్ మల్లన్న టీం నేడు బీఎస్పి కి సంపూర్ణ మద్దతు ప్రకటిస్తూ జక్కుల రాజకుమార్, మిట్టపల్లి కుశాల్, పప్పు ప్రశాంత్, ఇలవేణి శివకుమార్, జక్కుల దిలీప్, తుడి శ్రీకాంత్, జక్కుల మహేందర్ పార్టీలో చేరడం జరిగింది సుల్తానాబాద్ మండలం కాట్నపల్లి నుండి కల్వకుంట్ల రామారావు ఆధ్వర్యంలో పొన్నల కొమురయ్య పొత్తర్ల కొమురయ్య మాజీ వార్డ్ మెంబర్లు, నారాయణపూర్ గ్రామం నుండి ఎనిమిదో వార్డ్ మెంబర్ కల్లేపల్లి కుమార్ గారు పార్టీలో చేరారు . పెద్దపల్లి మండల అప్పన్నపేట గ్రామం నుండి మాటూరి దుర్గయ్య గారి ఆధ్వర్యంలో కంది సుధాకర్ మాజీ వార్డ్ మెంబర్, చింతపండు సంపత్, పిడుగు శ్రీనివాస్, రాజమౌళి మాజీ వార్డ్ మెంబర్, విజేందర్ యాదవ్ మాజీ వార్డ్ మెంబర్, పిడుగు రవి మాజీ వార్డ్ మెంబర్, కొండ పోచమల్లు యాదవ్ మాజీ వార్డ్ మెంబర్ తదితరులు పాల్గొన్నారు◌ా. మారేడుగొండ గ్రామం నుండి మాజీ ఉపసర్పంచ్ గడ్డం కనకయ్య గారు పార్టీలో చేరగా వారితోపాటు 40 మంది మహిళలు పార్టీలో చేరారు. కార్యక్రమంలో బీఎస్పీ జిల్లా నాయకులు అసెంబ్లీ నాయకులు మండల కమిటీ సభ్యులు మహిళా కన్వీనర్లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలపై నిత్యం పోరాడే సీపీఎంకి ఓటేయండి..

**- సిపిఎం పార్టీ అసెంబ్లీ అభ్యర్థి యర్రా శ్రీకాంత్**



**ఖమ్మం/ తల్లాడ నవంబర్ 16 (అక్షరంన్యూస్ ):** ఖమ్మంలో నిస్వార్ధంగా ప్రజా సమస్యలపై నిత్యం పోరాడే సీపీఎం కి సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుకు ఓటేయండనీ సీపీఎం పార్టీ అసెంబ్లీ అభ్యర్థి యర్రా శ్రీకాంత్ ప్రజలకు పిలుపిచ్చారు. ఖమ్మం అర్బన్ మండలం గోల్లగుడెం, పాండురంగాపురం, కొత్తగూ డెం డివిజన్లలో ఇంటింటికీ ప్రచారం నిర్వహిం చడం జరిగింది. సీపీఎం కార్యకర్తలు అభ్యర్థికి పూలమాలలు వేసి ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా యర్రా.శ్రీకాంత్ మాట్లాడుతూ ఖమ్మంలో అనేక రకాల సమస్యలపై నిరంతరం పోరాడింది సీపీఎం అన్ని అన్నారు.ఖమ్మంలో రెండు కార్పొరేట్ శక్తులు ఎన్నికలలో డబ్బుతో గెలవాలని చూస్తున్నారని, వారు ఎప్పుడైన ప్రజా సమస్యలపై పోరాడేరా అన్ని ప్రజలు ఆలోచించి నిత్యం ప్రజల కోసం కార్మికుల కోసం పనిచేస్తున్న నన్ను గెలిపించాలని కోరారు.నేను సామాన్యుడిని అన్ని గత 35 సంవత్సరాలుగా కార్మిక ఉద్యమంలో వారి సమస్యలపై పోరాడుతూ,ఎప్పుడు ఎవరికి ఏ సమస్య వచ్చినా నేను మీకు అందుబాటులో ఉంటానని తెలియజేశారు.గత నలభై ఐదు సంవత్సరాల నుంచి సిపిఎం పార్టీలో ఉంటూనే అనేక పోరాటాలు ప్రజల సమస్యల కోసం కృషి చేశానని తెలిపారు.అందుకనే ఈ ఎన్నికల్లో సిపిఎం పార్టీ అభ్యర్థిగా నేను పోటీ చేస్తున్నానని, నన్ను గెలిపిస్తే అసెంబ్లీ వేదికగా ప్రజా సమస్యలపై పోరాడుతానని,కావున మీరందరూ నాకు ఓట్లు వేసి గెలిపించగలరని ప్రజలను కోరారు.ఖమ్మంలో ప్రశ్నించే గొంతుక సీపీఎంకే సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుకే ఒట్టేయండి అన్ని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వై. విక్రమ్ సీపీఎం జిల్లా నాయకులు షేక్.మీరా సాహెబ్, అర్బన్ మండల కార్యదర్శి బత్తిని.ఉపేందర్,నాయకులు చింతల. రమేష్, తుడుం.ప్రవీణ్, యార్రబోయిన. గోవింద రావు, మోరిమేకల.అమరయ్యా, మంగయ్య, యార్రబోయిన.చిన్న వెంకటయ్య, యాకూబ్ పాషా, సిద్దిక్ మియ, రామ్మూర్తి, బండి. రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణను అభివృద్ధి పథంలో నడిపించే ఏకైక నాయకుడు కేసీఆర్...



**ఖమ్మం/తల్లాడ నవంబర్ 16 (అక్షరంన్యూస్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు దేశంలోనే ఆదర్శంగా నిలిచాయని రాజ్యసభ సభ్యులు బండి పార్థసారథి రెడ్డి అన్నారు...ఖమ్మం జిల్లా తల్లాడ మండలం లోని పలు గ్రామాల్లో ఆయన ఎన్నికల ప్రచారంతోపాటు ఆత్మీయ సమ్మేళ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు దేశంలో ఏ రాష్ట్రంలో అమలు కావట్లేదని,ఆ ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ కే దక్కిందన్నారు. పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి కేసీఆర్ పనిచేస్తున్నారని ఆయన అన్నారు. దళిత బందు, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ , రైతు బీమా, తదితర సంక్షేమ పథకాలు ప్రజలకు చేరువయ్యాయని, అన్నారు. గతంలో పాలించిన ప్రభుత్వాలు పేద ప్రజల సంక్షేమాన్ని విస్మరించారు అని అన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించే ఏకైక నాయకుడు ముఖ్యమంత్రి కేసీఆర్ అని బండి పార్థ సారధి రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రజలందరూ ముఖ్యమంత్రిగా మూడోసారి కేసీఆర్ చూడాలని రానున్న ఎన్నికల్లో కారు గుర్తుపై ఓటు వేసి సత్తుపల్లి నియోజకవర్గంలో బిఆర్ఎస్ అభ్యర్థి సండ్రవెంకట వీరయ్యను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆయన ఓటర్లు కోరారు. ప్రచారంలో భాగంగా గ్రామ గ్రామనా, రాజ్యసభ సభ్యులు బండి పార్థసారధి రెడ్డికి ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ రాయల వెంకట శేషగిరిరావు, డిసిసిబి డైరెక్టర్ గొర్ల సంజీవరెడ్డి, ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు, జెడ్పిటిసి దిరిశాల ప్రమీల, వైరా వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ధూపాటి భద్రరాజు, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు రెడ్డెం వీర మోహన్ రెడ్డి, దుగ్గిదేవర వెంకటలాల్, దగ్గుల రాజశేఖర్ రెడ్డి, కోడూరి వీర కృష్ణ, జివిఆర్ గుండ్ల వెంకటి, గుండ్ల నాగయ్య, కాంపాటి జమలయ్య, వజ్రాల రామిరెడ్డి, కేతినేని చలపతిరావు, బద్దం కోటిరెడ్డి, దగ్గుల శ్రీనివాసరెడ్డి, సర్పంచులు ఐలూరి లక్ష్మి, సూరంపల్లి లక్ష్మీనారాయణ, సొసైటీ చైర్మన్ ఐలూరి ప్రదీప్ రెడ్డి, ధూపాటి నరేష్ రాజు, శీలం శ్రీనివాస్ రెడ్డి, శశి కుమార్, కృష్ణారావు, కట్ట రాము, బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఖమ్మం జనసేన అభ్యర్థి రామకృష్ణ ప్రచారం..



**ఖమ్మం/తల్లాడ నవంబర్ 16 (అక్షరంన్యూస్)ఖమ్మం :** బీజేపీ బలపరచిన జనసేన ఖమ్మం నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి మిరియాల రామకృష్ణ ప్రచారంలో భాగంగా ఖమ్మం నగరంలో గల రమణగుట్ట లో ఇంటి , ఇంటికి తిరిగి ప్రచారం చేపట్టారు. ఈ ప్రచారంలో భాగంగా మిరియాల రామకృష్ణ మాట్లాడుతూ ఖమ్మం అభివృద్ధి అంటే ప్రధాన కూడలి చూపిస్తూ ప్రజలను మభ్యపెట్టడం కాదు , మంత్రి పువ్వాడ అజయ్ అభివృద్ధి జరిగి ఉంటే రమణగుట్టలో డ్రైనేజీ వ్యవస్థ ఎక్కడ వుంది , రోడ్డు వ్యవస్థ ఎక్కడ వుంది అని మిరియాల రామకృష్ణ విమర్శించారు. అంతే కాకుండా సామాన్య మధ్య తరగతి కుటుంబం నుండి వచ్చిన నేను ఆ మధ్య తరగతి కుటుంబం పడే భాద నాకు తెలుసు మీ కుటుంబ మనిషి గా నన్ను ఆదరించి గాజు గ్లాస్ గుర్తు పై ఓటు వేసి నన్ను గెలిపించాలి అని కోరారు. ఈ ప్రచారంలో బీజేపీ జనసేన కార్యకర్తలు , కేరింతలు కోలాహలంతో , ప్రచారానికి రెట్టింపు ఉత్సాహాన్ని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన బిజెపి జిల్లా నాయకులు , నగర కమిటీ సభ్యులు , వీర మహిళ విభాగం , వివిధ కమిటీ సభ్యులు , డివిజన్ అధ్యక్షులు , బిజెపి జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా పోచమ్మ తల్లి విగ్రహ పునః ప్రతిష్ట

**రాజన్న సిరిసిల్ల/ముస్తా బాద్/నవంబర్-16(అక్షరం న్యూస్):**

ముస్తా బాద్ మండలం గూడెం గ్రామం లో పోచమ్మ తల్లి దేవి ఆలయ పునః ప్రతిష్ట మహోత్సవాలు వేదోక్తంగా పూర్తయ్యాయి. ఈ నెల 14వ తేదీ నుండి ప్రతిష్ట కార్యక్రమాలు ప్రారంభమయ్యాయిగ్రామంలో గ్రామదేవతగా విరాజిల్లుతు పూజలందుకుంటున్న పోచమ్మ తల్లి నూతన విగ్రహ ప్రతిష్టకార్యక్రమాన్ని గ్రామస్తులు చేపట్టారు.బుధవారం ఉదయం గణపతి పూజ, పుణ్యాహవాచనం, ప్రతిష్ట సంకల్పము, దీక్షాధారణ, భద్ర మంత్ర పఠనం, అఖండ దీపం, మాతృదేవత ఆహ్వానం, మండపారాధన, యాగశాల ప్రవేశం నిర్వహించి సాయంత్రం ప్రతిష్ట విగ్రహానికి జలాధివాసం ఆదివాసము మంగళ హారతి మంత్రపుష్పం గావించారు.గురువారం స్థాపితం దేవత హోమం ఉదకశాంతి పారాయణము, మంత్రజపం తర్పణాలు అభిషేకము దేవతామూర్తులకు విశేష వాసములు దేవతామూర్తి కి జలది ఆదివాసము పుష్పాది వాసం, ఫలఆదివాసము, గావించారు గురువారం ఉదయం స్థాపిత విగ్రహానికి నానావిధ అభిషేకాలు గ్రామస్తుల చే నిర్వహింప చేసి యంత్ర విగ్రహ ప్రతిష్ట గావించారు. అనంతరం పోచమ్మ తల్లి కళ్యాణం ఓడి బియ్యం సమర్పణ చారు.అనంతరం హోమ కార్యక్రమం నిర్వహించి,ఈ సందర్భంగా ఆలయ కమిటీ చేర్మెన్ ఎల్లా గౌడ్ మాట్లాడుతూ పురాతన ఆలయం యినా పోచమ్మ ఆలయం పునః ప్రతిష్ట గ్రామస్తుల సహాయ సహకరలతో కార్యక్రమం చేపట్టామని తెలిపారు.,18 19 తేదీలలో అన్ని కుల సంఘాల ద్వారా బోనాల పండుగ నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సరితా శ్రీనివాస్,ఉప సర్పంచ్ శాడా



శ్రీనివాస్,ఎంపీటీసీ బొప్పా శ్రీధర్, కొమ్ము బాలయ్య, అంజన్ రావు . ఆలయ నిర్మాణ దాత చిట్నేని విమల హనుమంతరావు, విద్యా రాణి, చలాన్ రావు, స్థలా దాతలు శేఖర్ అంజయ్య, ధనలక్ష్మి రైస్ మిల్ నిర్వాహకులు కోడం విష్ణు తదితర విరాళాల దాతలను సన్మానించి, అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎఏంసీ మాజీ చైర్మన్ చిట్నేని ఆంజనేయరావు, ఎంపీటీసీ బొప్ప శ్రీధర్, వాల రాజేశ్వరరావు,ఈడుగు రాళ్ళ సంతోష్,మల్లేశం రాజలింగం, ,విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ ఐక్య సంఘం నాయకులు, భాగాల బాలయ్య, బ్రహ్మచారి, కొత్తపెల్లి శ్రీనివాస్, రుద్రోజు రమేష్, రవి, మనోజు, వెంకన్న, తిప్పవరం విష్ణు, నవీన్ తదితరులు పాల్గొన్నారు.తదితరులు పాల్గొన్నారు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు గ్రామస్తులు విశేషంగా తరలి వచ్చి ప్రతిష్టంలో పాల్గొని పోచమ్మ తల్లి కృపకు పాత్రులయ్యారు.

## న్యాయం చేయాలంటూ నేరెళ్ల బాధితుడి నిరసన




**రాజన్న సిరిసిల్ల/ స్టాపర్/ నవంబర్ -16 (అక్షరం న్యూస్):**“నేర్ల బాధితుల ఉసురు తీసుకున్న నేరగాళ్లు” అనే ఫ్లెక్సీ తో నేరెళ్ల బాధితుడు కోలా హరీష్ అంబేద్కర్ విగ్రహం వద్ద వినూత్న నిరసన తెలిపాడు. నేరెళ్ల ఘటన జరిగి ఎనిమిదేళ్ల అవుతోందని కేటీఆర్ కు ప్రమేయం లేకపోతే తమకు ఎందుకు న్యాయం చేయడం లేదంటూ ఆవేదన వ్యక్తం చేశాడు. తమకు థర్డ్ డిగ్రీ చేసి తమ జీవితాలను నాశనం చేశారని కన్నీరు మున్నీరయ్యాడు. సిరిసిల్లలో కేటీఆర్ కు ఓట్లు అడిగే అర్హత లేదని విమర్శించాడు. నేరెళ్ళ ఘటనలో తన ప్రమేయం లేకపోతే తక్షణమే సదరు పోలీసు అధికారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని ఎందుకు తీసుకోలేదని ప్రశ్నించాడు.

## శాంతియుతంగా ఎన్నికలు జరిగేలా ప్రజలు సహకరించాలి

**-ఎస్సై నవత**



**రాజన్న సిరిసిల్ల జిల్లా/ వీర్నపల్లి మండలం/ నవంబర్ 16 (అక్షరం న్యూస్):** వీర్నపల్లి మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో ఎస్సై నవత ఆధ్వర్యంలో పోలీసు బలగాలు కవాతు కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై నవత మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజల విశ్వాసం కల్పించడానికి కవాతు నిర్వహించినట్లు తెలిపారు. శాంతియుతంగా ఎన్నికలు జరిగేలా ప్రజలు సహకరించాలని కోరారు. ప్రజలు ఎలాంటి ఒత్తిళ్లకు గురి కాకుండా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. ఈ కవాతులో కానిస్టేబుల్ ప్రశాంత్, పోలీస్ సిబ్బంది బిఎస్ఎఫ్ సాయుధ బలగాలు పాల్గొన్నారు.

# 16 వేల మెట్రిట్ టన్నుల వరి ధాన్యం కొనుగోలు

**- రైతుల ఖాతాలోకి రూ.1.88 కోట్లు చెల్లింపులు**

**- పౌరసరపరాల శాఖ డిఎం ముప్పిడి శ్రీకాంత్**

**పెద్దపల్లి ప్రతినిధి నవంబర్ 16 అక్షరం న్యూస్:** పెద్దపల్లి జిల్లాలో ఇప్పటివరకు 16 వేల 122 టన్నుల వరి ధాన్యం కొనుగోలు చేసినట్టు పెద్దపల్లి జిల్లా పౌరసరపరాల శాఖ డి ఎం ముప్పిడి శ్రీకాంత్ తెలిపారు. కొనుగోలు చేసిన ధాన్యంలో 855.840 మెట్రిక్ టన్నుల వరి ధాన్యానికి కోటి 88 లక్షల రూపాయలు రైతు ఖాతాలో జమ చేసినట్టు ఆయన పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ సమీకృత భవనంలోని తన కార్యాలయంలో ధాన్యం కొనుగోలుకు సంబంధించి అక్షరం ప్రతినిధితో మాట్లాడారు. పెద్దపల్లి జిల్లాలో 307 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయగా, అన్ని కేంద్రాలు ప్రారంభించగా, ఇప్పటివరకు 125 కేంద్రాల్లో దాన్యం కొనుగోలు జరుగుతున్నాయని



ఆయన పేర్కొన్నారు. ఇప్పటివరకు 1974 మంది రైతులు నుండి 35.51 కోట్ల రూపాయల విలువచేసే 16,122 మెట్రిక్ టన్నుల వరి ధాన్యం కొనుగోలు చేయగా, 119 మంది రైతులకు సంబంధించి 855 మెట్రిక్ టన్నుల వరి ధాన్యానికి సంబంధించి ఒక కోటి 88 లక్షల రూపాయలు లింకులు చేపట్టగా, 6458 మెట్రిక్ టన్నుల వరి ధాన్యానికి సంబంధించి డాటా ఎంట్రీ చేసినట్టు తెలిపారు. జిల్లాలో కొనుగోలు చేసిన ధాన్యం విక్రయం కోసం 150 రైస్ మిల్లులు ఎంపిక చేసినట్టు డిఎం వివరించారు. వరి ధాన్యం కొనుగోలుకు సంబంధించి 15.80 లక్షల గన్ని సంచులు అందుబాటులో ఉన్నాయని డి ఎం పేర్కొన్నారు. ధాన్యం కొనుగోలుకు సంబంధించి ఎలాంటి ఆటంకాలు లేకుండా తగిన జాగ్రత్త చర్యలు తీసుకుంటున్నామని కొనుగోలు చేసిన వెంటనే ధాన్యాన్ని కేటాయించిన మిల్లులకు తరలిస్తున్నామని ఆయన పేర్కొన్నారు. డాటా ఎంట్రీ అయినా రైతులకు సాధ్యమైనంత తొందరలో చెల్లింపులు జరిగేలా చర్యలు తీసుకున్నట్టు డి ఎం శ్రీకాంత్ తెలిపారు.

## కేటీఆర్ గెలుపులో కీలకం కానున్న 'గిరి'జనం

- లైవ్ నరేష్ నాయక్




**రాజన్న సిరిసిల్ల/ స్టాపర్/ నవంబర్ - (అక్షరం న్యూస్):** రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో లంబాడీల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు బానోత్ నరేష్ నాయక్ మాట్లాడుతూ సిరిసిల్ల నియోజకవర్గంలో సుమారు 35 వేల పైచిలుకు గిరిజనులు ఓటర్లు కలిగి ఉన్నారని, కానీ సరైన ప్రాధాన్యత కలిగించక పోవడం బాధాకరమన్నారు. తొమ్మిది సంవత్సరాల పాలనలో అనేక సమస్యపై కొట్టుమిట్టాడుతున్నామని, ముఖ్యంగా పోడు సమస్య, గిరిజన సంక్షేమ శాఖ తరపు విషయంలో, గిరిజన భవనం నిర్మాణం కావచ్చు, ఎస్టీ బ్యాక్ లాగ్ పోస్ట్ , గిరిజన బంధు అమలు చేస్తామని చెప్పి విస్మరించడం. రెవెన్యూ గ్రామ పంచాయతీలుగా ప్రకటించకపోవడం ఇలా చూసుకుంటే చాలా సమస్యలతో ఉన్నారు. కేటీఆర్ నమ్ముకున్న సామాజిక వర్గాలు వారి వారి అభ్యర్థులకు మద్దతు తెలిపాయి. ఇప్పుడు మా గిరిజన ఓటర్లు కీలకం కానున్నారని అన్నారు.

## బి.ఆర్.ఎస్‌లో చేరిన బీజేపీ సీనియర్ కార్యకర్త...



**రాజన్న సిరిసిల్ల /వేములవాడ, నవంబర్ - 16 (అక్షరం న్యూస్):** రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండల కేంద్రానికి చెందిన ఆర్.ఎస్.ఎస్, బిజెపి సీనియర్ కార్యకర్త మండలోజి సాయి కుమార్ చారి బి.ఆర్.ఎస్ పార్టీలో చేరాడు. గురువారం రుద్రంగి పర్యటనకు వెళ్లిన బి.ఆర్.ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావు సమక్షంలో పార్టీలో చేరిన ఆయనకు లక్ష్మీ నరసింహా రావు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం సాయి కుమార్ మాట్లాడుతూ బీజేపీ ప్రజలను మోసం చేసే విధానంతో, నమ్మక ద్రోహం చేసే ఉదేశ్యంతో ముందుకు వెళ్తుందని భావించి, బి.ఆర్.ఎస్ పార్టీలో చేరడం జరిగిందని, నవంబర్ 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ గెలుపు కొరకు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ గట్ల మీనయ్య, సెస్ డైరెక్టర్ ఆకుల గంగారాం, మంచే రాజేశం, దయ్యాల కమలాకర్, చెప్యాల గణేష్, బండారి నర్సయ్య, బాబా, శ్యామ్, సతీష్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## మర్రిపల్లి గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించిన చల్మెడ కూతురు...!



**రాజన్న సిరిసిల్ల /వేములవాడ, నవంబర్ - 16 (అక్షరం న్యూస్):** గడపగడపకు గులాబీ జెండా కార్యక్రమంలో భాగంగా గురువారం వేములవాడ రూరల్ మండలం మర్రిపల్లి గ్రామంలో బి.ఆర్.ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీ నరసింహా రావు కూతురు నిహారిక ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో భాగంగా స్థానిక సర్పంచ్ కటకం మల్లేశంతో కలిసి ఇంటింటికి వెళ్లిన ఆమె మహిళలను, చిన్నారులను, వృద్ధులను ఆప్యాయంగా పలకరించుకుంటూ ముందుకు సాగారు. బి.ఆర్.ఎస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరించుకుంటూ, ఎన్నికల మేనిఫెస్టోను చూపించుకుంటూ రాష్ట్రం మరింత అభివృద్ధి చెందాలన్నా, అందరికి అభివృద్ధి ఫలాలు సక్రమంగా అందాలన్నా మళ్ళీ ఒకసారి కారు గుర్తుకే ఓటు వేయాలని, అభివృద్ధి చేయాలనే ఆశయంతో వస్తున్న చల్మెడను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. వారి వెంట స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు,మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రచారంలో దూసుకుపోతున్న బిజెపి, జనసేన...

- భాజాపా తోనే సుస్థిర సమర్థవంతమైన పాలన సాధ్యం...
- భాజపా సత్తుపల్లి నియోజకవర్గ అభ్యర్థి నంబూరి రామలింగేశ్వరరావు



**ఖమ్మం/ తల్లాడ నవంబర్ 16 (అక్షరంన్యూస్):** బిజెపి తల్లాడ మండల అధ్యక్షుడు ఆపతి వెంకట రామారావు ఆధ్వర్యంలో జరిగిన ప్రచార కార్యక్రమంలోజనసేన పార్టీ బలపరిచిన భారతీయ జనతా పార్టీ అభ్యర్థి నంబూరి మలింగేశ్వర రావు గెలుపే లక్ష్యంగా జరుగుతున్న ప్రచార కార్యక్రమంలో భాగంగా గురువారం తల్లాడ మండలంలోని అన్నారు. గూడెం గ్రామంలో ఇంటింటి ప్రచార కార్యక్రమాన్ని జనసేన భాజపా కార్యకర్తలతో కలిసినిర్వహించటం జరిగినది. ఈ కార్యక్రమంలో అభ్యర్థి నంబూరి రామలింగేశ్వర రావు తో పాటుగా భాజాప రాష్ట్ర నాయకులు కనకాల వెంకటరామయ్య నియోజకవర్గ కన్వీనర్ భాస్కర్ని వీరంరాజుపాల్గొని ఓటర్లను ఓట్లు అభ్యర్థిస్తూ ప్రచార కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నో వేల మంది అమరవీరుల త్యాగాల పునాదులపై ఏర్పడిన తెలంగాణలో కేవలం ఒక కుటుంబానికే పరిమితం అయినదని ఆ కుటుంబ పాలనను అంతం చేయాలని అది భాజాపాకే సాధ్యమని నీళ్లు నిధులు నియామకాల కోసంఏర్పరచుకున్న బంగారు తెలంగాణ కేవలం కల్వకుంట్ల వారిదే బంగారు కుటుంబం అయినదని దానిని అంత మొందించటం భాజాపాకే సాధ్యమని రాబోయే రోజుల్లోతెలంగాణ గడ్డపైకాషాయపు జెండా ఎగురవేయడం తధ్యమని ఈ అవినీతి పాలనను అంతమొందించడం ఖాయమని ప్రజా పరిపాలన రావడం ఖాయమని దేశంలో ప్రధాని నరేంద్ర మోడీ మచ్చలేని అవినీతి రహిత పాలన వలె తెలంగాణలో కూడా అలాంటి పరిపాలన కోసం మీరంతా ఒక్కసారి భాజాపాకు అవకాశం ఇవ్వాలని ఓటర్లను అభ్యర్థిస్తూ ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ ప్రచార కార్యక్రమంలో వైయస్సార్సీపి పార్టీ రాష్ట్ర యూత్ కోఆర్డినేటర్ నంబూరు ఓంకార్ కార్తీక్, నాయకులు తెజావత్ బాలాజీ నాయక్, గాదె కృష్ణా రావు, ఎల్లంకి సుధాకర్, రాయల రమేష్, జనసేన మండల అధ్యక్షులు తెనాలి దినేష్, మండల ఆర్గనైజింగ్ కార్యదర్శి శివరామకృష్ణ, నాయకులు బాబ్జి, అనూష, మిరియాల శివాజీ, తదితరులు పాల్గొన్నారు.

## వైరా రిజర్వాయర్ ఆయకట్టు పరిధిలో

# పంటలు ఎండిపోకుండా కాపాడాలి..



- వంద కోట్ల రూపాయలు నష్టం జరగకుండా నివారించాలి..
- రైతులు ఆందోళన, వినతి..
- ఉన్న నీరు విడుదల చేయవద్దనే ప్రభుత్వ ఆదేశాలు విరమించుకోవాలి..నవంబర్ 18 మహా ధర్నా ...
- 20 నుంచి రైతు దీక్షవైరా నియోజకవర్గ అభ్యర్థులు
- ప్రత్యక్షం గా పాల్గొన్నాలి... బొంతు రాంబాబు

**ఖమ్మం/వైరా నవంబర్ 16( అక్షరంన్యూస్):** వైరా రిజర్వాయర్ ఆయకట్టు పరిధిలో పంటలు ఎండిపోకుండా కాపాడాలని కోరుతూ ఆయకట్టు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో రైతులు వైరా ఐబీ డిఇ కార్యాలయం వద్ద రైతులు తమ వరి పంట పొలాలు నుంచి వరి దుబ్బులు తీసుకువచ్చి అధికారులు కు తమ పంట పరిస్థితి వివరించి ఆందోళన చేసి డిఇ శ్రీనివాసరావు కు రైతులు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు, వైరా సోసైటి మాజీ చైర్మన్ తాతా రంగారావు మాట్లాడుతూ ఆయకట్టు పరిధిలో ఇరవై వేల ఎకరాల్లో వరి పంట ఒక్క తడి అందిస్తే 100 కోట్లు రూపాయలు విలువ అయిన పంట రైతు చేతికి వస్తుంది అని లేకపోతే రైతులు చేతి నుండి ఖర్చు చేసిన 50 కోట్లు రూపాయలు తోపాటు శ్రమ కూడా కోల్పోతారు అని అన్నారు, ఇప్పటికే జిల్లా కలెక్టర్, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు , అధికారులు , ప్రజా ప్రతినిధులు దృష్టి కి తీసుకు వెళ్ళిన సమస్య పరిష్కారం కాలేదని అన్నారు. వైరా రిజర్వాయర్ లో ప్రస్తుతం ఉన్న 10 అడుగులు నీరు విడుదల చేయవద్దనే ప్రభుత్వ ఆదేశాలు విరమించుకోవాలి అని డిమాండ్ చేశారు, మిషన్ భగీరథ కు వినియోగించిన నీటి కి ప్రత్యామ్నాయం గా సాగర్ జలాలు ఒక్క టియంసి వైరా రిజర్వాయర్ కు తక్షణమే విడుదల చేయాలని కోరారు. సాగునీట విడుదల రెండు రోజుల ఆలస్యం అయిన రైతులు తీవ్రంగా నష్టపోతారుఅనిఅన్నారు. సన్న, చిన్నకారు, కౌలు రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు అని గత్యంతరం లేని పరిస్థితుల్లో ప్రత్యక్ష రైతు ఉద్యమ కార్యాచరణ కు నిర్ణయం తీసుకున్నాం అని అన్నారు, నవంబర్ 18 న వైరా ఇరిగేషన్ కార్యాలయం వద్ద రైతులు మహా ధర్నా,20 న రైతు దీక్ష జరుగుతుంది రైతులు తోపాటు వైరా నియోజకవర్గం నుంచి వివిధ రాజకీయ పార్టీలు తరపున ఎన్నికల బరిలో ఉన్న అభ్యర్థుల తోపాటు ఇండిపెండెంట్ అభ్యర్థులు కూడా రైతు ఉద్యమం లో ప్రత్యక్షంగా పాల్గొన్నాలని విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో పూసలపాడు సోసైటి చైర్మన్ గాలి శ్రీనివాసరావు, వైరా సోసైటి డెరైక్టర్ వనమా చిన్న సత్యనారాయణ, సుంకర సుధాకర్,మల్లెంపాటి రామారావు, పారుపల్లికృష్ణారావు,గొల్లపూడిహరినాధబాబు పైడి పల్లి సాంబశివరావు,హరి వెంకటేశ్వరరావు, , కురుగుంట్ల శ్రీనివాసరావు, జాలాది గోపాల్ రావు, సైదులు, బెజవాడ వీరభద్రం, కామినేని రవి,పల్లెబోయిన కృష్ణ, బొడు బాబు, తూము సుధాకర్,బాజ్జోజ్జ రమణ , మేడా శరబంధి, కోడూరి సత్యనారాయణ, బాణాల శ్రీనివాసరావు,ద్రోణాదుల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే పెట్టించిన..అక్రమ కేసులను ఎత్తివేపిస్తా...






**- రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమే.. కార్యకర్తలను కంటికి రెప్పలా చూసుకుంటాం.**
**- సిపిఐ పార్టీ బలపరిచిన పాలేరు కాంగ్రెస్ అభ్యర్థి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,**
**కైకొండాయిగూడెం కార్పొరేటర్‌తో పాటు వెయ్యి కుటుంబాలు కాంగ్రెస్ లో చేరిక..**

**ఖమ్మం/ తల్లాడ నవంబర్ 16 (అక్షరంన్యూస్):** ఖమ్మం రూరల్: రాబోయేది కాంగ్రెస్ ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి కార్యకర్తలపై పెట్టించిన అక్రమ కేసులను ఎత్తివేపిస్తానని సిపిఐ పార్టీ బలపరిచిన కాంగ్రెస్ అభ్యర్థి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మన ఓట్లపై గెలిచి చల్లుకున్న కుంకాలు ఆరకముందే పార్టీ ఫిరాయించడమే కాకుండా దౌర్జన్యంగా ఈ విధంగా ఇబ్బందులు కలిగించడం దుర్మార్గమన్నారు. ఖమ్మం రూరల్ మండలం పరిధిలోని కైకొండాయిగూడెం 1 డివిజన్ కార్పొరేటర్ తేజావత్ హుస్సేన్, సుమారు వెయ్యి కి పైగా కుటుంబాలు నాగటి ఉపేందర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో గురువారం చేరాయి. వీరికి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఖమ్మం కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి తుమ్మల నాగేశ్వరరావు కాంగ్రెస్ పార్టీ కండువాను కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో పొంగులేటి మాట్లాడుతూ... పాలేరు నియోజకవర్గంలో ఎక్కడికి వెళ్లిన ప్రతి ఒక్కరూ తనకు చెబుతున్న ఒకే ఒక్క మాట తమపై ఇష్టానుసారంగా అక్రమ కేసులు బనాయించినట్లుగా తెలుపుతున్నారని అన్నారు. డిసెంబర్ 9వ తారీఖున రాబోయే కాంగ్రెస్ ప్రభుత్వంలో కార్యకర్తలను కంటికి రెప్పలా చూసుకుంటానని అన్నారు. ఈ కేసుల విషయంపై తాను ,తుమ్మల ,భట్టి అనేక వేదికలపై కార్యకర్తలకు హామీ ఇచ్చామన్నారు. ఇచ్చిన మాట చేసిన వాగ్దానాలను ఒక్క అడుగు కూడా వెనక్కి వేసేది లేదన్నారు. విచారణ చేపించి అక్రమ కేసులు అన్నింటిని ఏ విధంగా డ్రాప్ చేపించాలో చర్యలు చేపట్టడం జరుగుద్దన్నారు. ఇంకా 12 రోజులు మాత్రమే సమయం మిగిలి ఉందని కష్టపడి కాంగ్రెస్ పార్టీ గెలుపుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఖమ్మంలో తుమ్మలను, పాలేరులో నన్ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు. అంతేకాకుండా రాష్ట్రవ్యాప్తంగా మీ మీ పరిచాయాలను బట్టి బంధువులు, ఫ్రెండ్స్, శ్రేయోభిలాషులతో మాట్లాడి కాంగ్రెస్కు ఓట్లు వేయించే ప్రయత్నం చేయాలన్నారు. తుమ్మల మాట్లాడుతూ.. నా అభిమతం ఎప్పుడు అభివృద్ధిని గ్రామాల్లో ఘర్షణ వాతావరణం తనకు ఇష్టం ఉండదన్నారు. రాజకీయాలు విధానపరంగా ఉండాలే తప్ప దాడులు చేసుకునేలా ఉండకూడదన్నారు. మంచి రోజులు రాబోతున్నాయని ఏమాత్రం ఆలస్యం చేయకుండా ప్రజల్లో ఉంటూ కాంగ్రెస్ పార్టీ గెలుపుకు కృషి చేయాలన్నారు. పొంగులేటి.. తుమ్మల వేరు కాదని మేమిద్దరం ఒక్కటే అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ యువజన నాయకుడు రాంరెడ్డి శ్రీ చరణ్ రెడ్డి, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పువ్వాల దుర్గాప్రసాద్, జిల్లా నాయకుడు బాలసాని లక్ష్మీనారాయణ, మండల నాయకులు కన్నేటి వెంకన్న, బైరు హరినాథ్ బాబు, మద్ది వీరారెడ్డి, బోడ వీరన్న, స్థానిక నాయకులు నాగాటి రాజు, భూక్య ఉపేందర్ ,శీలం వెంకన్న ,సిహెచ్ వీరస్వామి, అక్కిరామయ్య పందుల శివరాం రామయ్య , నాగయ్య , ఎల్ వెంకన్న, సంపేట ఉపేందర్, గిరి,గంగావత్, శ్రీనివాస్, షేక్ సబిక్ , బి అశోక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ముస్లింల సమస్యలపై నామ అలుపెరగని పోరాటం





**- హోంమంత్రి మహమూద్ అలీ**
**- గత పాలకుల వల్లే ముస్లింలు వెనుకబడ్డారు..**
**- గత పాలకులుముస్లింలను ఓటు బ్యాంకుగా చూశారు...**
**- పదేళ్లలో కేసీఆర్ వారిని అన్ని విధాలా అభివృద్ధి..**
**- కేసీఆర్ ముస్లింలను అక్కున చేర్చుకున్నారు..**
**- వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమే..**
**- జిల్లాలో అన్ని సీట్లు మావే..**
**- పువ్వాడను గెలిపించి, మరింత అభివృద్ధి కి చేయుతనివ్వండి..**
**- పువ్వాడ అజయ్ కుమార్ విజయాన్ని కాంక్షిస్తూ ఖమ్మంలో ముస్లింలతో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశంలో ఎంపీ నామ నాగేశ్వరరావు**

**ఖమ్మం/ తల్లాడ నవంబర్ 16 (అక్షరంన్యూస్):** బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం ఎంపీ నామ నాగేశ్వరరావు ముస్లిం మైనార్టీ సమస్యలను, తెలంగాణా సమస్యలను పార్లమెంట్ లో పెద్ద ఎత్తున లేవనెత్తి పోరాడుతున్నారని రాష్ట్ర హోంశాఖ మంత్రి మహమూద్ అలీ అన్నారు. గురువారం ఖమ్మ%శీ%లో పువ్వాడ అజయ్ కుమార్ విజయాన్ని కాంక్షిస్తూ ఏర్పాటు చేసిన ముస్లిం ల ఆత్మీయ సమావేశంలో హోంమంత్రి అలీ మాట్లాడారు. ఎంపీ నామ రాష్ట్ర సమస్యలపై పార్లమెంట్ లో అలుపెరగని పోరాటం చేస్తున్నారని అన్నారు. ఎంపీ నామ నాగేశ్వరరావు మాట్లాడుతూ గత పాలకుల స్వార్థ రాజకీయాల వల్లే ముస్లిం లు అన్ని విధాలా వెనుకబడ్డారని అన్నారు. గత పాలకులు ముస్లింలను ఓటు బ్యాంకు గా వాడుకుని, అభివృద్ధి చేయకుండా వదిలేశారని ధ్వజమెత్తారు. దేశాన్ని 65 ఏళ్ళు పాలించిన పార్టీ ముస్లిం లను ఏమాత్రం పట్టించుకోలేదని, అందువల్లనే ముస్లింలు అన్ని విధాలా వెనుకబడిపోయారని అన్నారు.అన్నేళ్ళ ఏమి ఒరగబెట్టని వాళ్ళు ఇప్పుడొచ్చి, ఏదో చేస్తామని శుష్క వాగ్దానాలు చేస్తున్నారని దుయ్యబట్టారు. ఈ పదేళ్లకాలం లో సీఎం కేసీఆర్ వారిని ఎన్నో పథకాలతో అభివృద్ధి చేశారని అన్నారు. రైతులను, మైనార్టీలను, అన్ని వర్గాల వారిని అక్కున చేర్చుకొని, సమాన అవకాశాలు కల్పించిన ఘనత కేసీఆర్ కే దక్కుతుందన్నారు. ఇప్పుడు ఎన్నికలు రాగానే ఇక్కడికి వచ్చి మాయ మోసపు మాటలు చెబుతున్నారని , వాటిని నమ్మొద్దన్నారు. వారు పాలించే రాష్ట్రాల్లో లేని పథకాలను ఇక్కడ ఎలా అమలు చేస్తారని ప్రశ్నించారు. కేసీఆర్ వల్ల రాష్ట్రం పచ్చబడే సరికి చూసి ఓర్వలేక మాయ మోసపు మాటలు చెబుతున్నారని అన్నారు. ఎవరెన్ని చెప్పినా జిల్లాలో అన్ని స్థానాలను బీఆర్ఎస్ పార్టీనే సొంతం చేసుకుంటుందని అన్నారు. వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని, మూడోసారి సీఎం అయ్యేది కేసీఆరేనని నామ అన్నారు. ప్రభుత్వం ఏర్పడగానే మేనిఫెస్టో ను బ్రహ్మ%శీ%డ%శీ%గా అమలు చేసుకుందామని అన్నారు. పువ్వాడ అజయ్ కుమార్ ను మంచి మెజార్టీతో గెలిపించి, మరింత అభివృద్ధి కి అవకాశం కల్పించాలని నామ నాగేశ్వరరావు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అభ్యర్థి పువ్వాడ అజయ్ కుమార్, డీసీసీబీ చైర్మన్ కూరాకుల నాగభూషణం, సుడా చైర్మన్ బచ్చు విజయకుమార్, మేయర్ నీరజ, పార్టీ కార్పొరేటర్ కర్నాటి కృష్ణ , నగర అధ్యక్షులు పగడాల నాగరాజు,మైనార్టీ నాయకులు ఖమర్, షౌకత్అలీ, మగ్బుల్, ఇసాక్, పల్లా రోజిలీనా, షకీనా, పల్లా రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## చేరికలతో జోరు మీద కాంగ్రెస్



**కాల్వ శ్రీరాంపూర్, పెద్దపల్లి జిల్లా నవంబర్ 16 అక్షరం న్యూస్:** మండలంలోని ఆశన్న పల్లె గ్రామ సర్పంచ్ మందరమ వెంకన్న తన అనుచరులతో గురువారం రోజున పెద్దపల్లి కాంగ్రెస్ అభ్యర్థి విజయ రమణారావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలోచేరడం జరిగింది. వారికి విజయరమణరావు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారికి శుభాకాంక్షలు తెలియజేశారు .అలాగే ఉషన్నపల్లి గ్రామం నుండి సుమారు 15 మంది కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది వారికి విజయరమణారావు పార్టీ కండువా కప్పి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో విజయ రమణారావు మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం మీద వ్యతిరేకతతో ప్రజలంతా ఉన్నారని .బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని నమ్మే పరిస్థితిలో ప్రజలు లేరని రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడం ఖాయమని .పెద్దపల్లిలో కాంగ్రెస్ పార్టీ భారీ విజయం సాధించడం ఖాయమని త్వరలో ప్రజలకు మంచి రోజులు రాబోతున్నాయని చెప్పడం జరిగింది .ఈ కార్యక్రమంలో కాల్వ శ్రీరాంపూర్ మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్, మండల అధ్యక్షులు గాజనవేణ సదయ్య, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ,కార్యకర్తలు పాల్గొన్నారు.

## బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ వికాస్ ఎన్నికల ప్రచారం

**- డప్పు చప్పుళ్ళు, ఒగ్గు డోలు విన్యాసాలతో ఘన స్వాగతం పలికిన రుద్రంగి మండల ప్రజలు**



**రాజన్న సిరిసిల్ల /వేములవాడ, నవంబర్ - 16 (అక్షరం న్యూస్):** రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి. బండపల్లి. మరియు చందుర్తి మండలం ఎనుగంటి. గ్రామాల్లో బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ వికాస్ ఎన్నికల ప్రచారంలో భాగంగా భారీ రోడ్ షో ను నిర్వహించారు. డబ్బు చప్పుల్లతో ఒగ్గు డోలు కళాకారులతో మహిళలు మంగళారతులు, బోనాలు, బతుకమ్మలతో డాక్టర్ వికాస్ కి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా డాక్టర్ వికాస్ మాట్లాడుతూ తాను రాజకీయాలకు స్వార్థం కోసం రాలేదని, ప్రజల కోసమే వచ్చానని, తనపై ఎలాంటి అవినీతి ఆరోపణలు లేవని ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాల కోసం తిరగాల్సిన అవసరం లేదని తమ ఇంటి వద్దకే ప్రభుత్వ పథకాలను తీసుకువస్తామని, నాడు ఇంటికో ఉద్యోగం ఇస్తామని ఎన్నికల్లో గెలిచిన తర్వాత ఉద్యోగాలన్నీ తన ఇంటిలోనే పెట్టుకున్న బీఆర్ఎస్ నాయకులు గ్రామాలను ఎలా అభివృద్ధి చేస్తారని, పది సంవత్సరాలుగా పదవిలో ఉండి కేవలం తమ నియోజకవర్గాల్లో అభివృద్ధి చేసుకొని మిగతా నియోజకవర్గాన్ని కన్నెత్తి చూడలేదని, వేములవాడ నియోజకవర్గాన్ని దత్తకు తీసుకునే మొనగాడు ఎవరు పుట్టలేదని, బిజెపికి ఓటు వేసి తనను అసెంబ్లీకి పంపిస్తే అభివృద్ధి చూపించి ఇతర నియోజకవర్గాలను కూడా తానే దత్తత తీసుకుంటానని అన్నారు..

## తప్పుడు ప్రచారాలను నమ్మవద్దు

**-తారక రామా హాస్పిటల్ యజమాని దొంతుల రమేష్**




**రాజన్న సిరిసిల్ల/ సిరిసిల్ల అర్బన్/ నవంబర్ 16 (అక్షరం న్యూస్):** హాస్పిటల్ ద్వారా ప్రజలకు సేవ దృక్పదముతో ట్రీట్మెంట్ నిర్వహిస్తుంటే కొంతమంది గిట్టని వారు కావాలని తప్పుడు ప్రచారం చేస్తున్నారని సిరిసిల్ల పట్టణం పాత బస్టాండ్ సమీపంలోని తారక రామా హాస్పిటల్ యజమాని దొంతుల రమేష్ ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో ఎల్లారెడ్డిపేట మండలం నారాయణపురం గ్రామానికి చెందిన అనారోగ్యంగా ఉన్న వ్యక్తికి మూడు లక్షల రూపాయలతో అయ్యే ఖర్చును 70 వేల రూపాయలకే ట్రీట్మెంట్ చేసి సక్సెస్ చేశామని దీనితో మా హాస్పిటల్ కు మంచి పేరు వచ్చిందని అన్నారు. రెండు మూడు నెలల క్రితం తారకరామా ఆరోగ్య చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఒక్క రూపాయి కే వైద్యం ప్రవేశపెట్టామని దీనిని కొన్ని ప్రైవేట్ హాస్పిటల్లు, ల్యాబ్ యజమానులు చూసి ఓర్వలేక మా హాస్పిటల్ పై తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. మొన్న జరిగిన వ్యక్తి చనిపోయిన సంఘటనకు డాక్టర్లది గాని సిబ్బంది గానీ ఎలాంటి నిర్లక్ష్యం లేదని అన్నారు. తారకరామ హాస్పిటల్ పై తప్పుడు ప్రచారాలను ప్రజలు నమ్మవద్దని ఈ సందర్భంగా అన్నారు.